Reg. No. 1118

విడిపత్రిక ఒకఅణా.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరీ మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
అన్నిపూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును
మోతి R. శ్రీరాములు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి
ప్రధానులు
N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.

ఆంధ్రపత్రిక

316080

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 25-7-1944 No 98

యూరప్‌యుద్ధం త్వరలో ముగియవచ్చు

సిమీద్వీపం మిత్రవశం

జర్మనుసేనాని లొంగిపోయాడు

రెయిరో, జూలై 23: గ్రీకు సేనలు, బ్రిటిషు సేనలు జర్మనువశంలో వున్న సిమీదీవిని వశపరచుకొన్నయి. ఇది మధ్యధరా సముద్రంలో డొడెకనీస్ దీవుల్లో వుంది శత్రువులు 15 మంది చచ్చిపోయారు. 150 మంది ఖైదీలుగ చిక్కారు మిత్రసైన్యాలు చాలా స్వల్పం. మిత్ర నౌకాదళం సిమీ దుర్గంపై ఫిరంగులు కాల్చింది. అర్ధరాత్రి పూట మిత్రసేనలు దిగినయి. పూరుమధ్య కోటలో జర్మను సేనాని బసపట్టానికి లొంగలేదు. ద్వారకు పోతే గుండ్లవర్షం గుప్పించినాడు. చివరకు ద్వీపమంతా పట్టేసుకున్నామని చెప్పగా లొంగిపోయాడు. చీకటిపడ్డాక ముఖ్యమైన మిత్రసేన తిరిగి వచ్చేసింది.

బ్రిటిష్ ప్రధాని చర్చిల్ అభిప్రాయం

'జర్మనీలో మహాసంక్షోభం'

చర్చిల్

లండన్, జూలై 23: "జర్మనీలో తీవ్రమైన దుర్లక్షణాలు కనిపిస్తున్నవి. ఒకరి నొకరు తుపాకులతో కాల్చుకుంటున్నారు. మనం అనుకున్నదానికంటే ముందుగానే, యుద్ధం సమాప్తం కావచ్చు" అని బ్రిటిష్‌ప్రధాని చర్చిల్ నార్మండీలో రాయల్ వైమానికోద్యోగులను సంబోధిస్తూ తెలియజేశారు.

"జర్మనీ మహాసంక్షోభావస్థలో వున్నది. ఆ సంక్షోభం ఇంతా, అంతా అని చెప్పడానికి శక్యంకాదు." అని కూడా చర్చిల్ అన్నాడని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

నార్మండీ రంగం: చర్చిల్ పరిశీలన

లండను, జూలై 23: బ్రిటిషుప్రధాని చర్చిల్, జనరల్ ఇస్మే, చ్చిల్ కింద పనిచేసే ఇతర ఉద్యోగులు మూడురోజుల పాటు నార్మండీ యుద్ధరంగాన్ని దర్శించి తిరిగివచ్చారని అధికారప్రకటన తెలియజేస్తున్నది. ప్రధాని చర్చిల్ జనరలు మాంట్‌గోమెరీతో ఈ యాడు రోజుల వ్యవధిలో అనేక సమాలోచనలు జరిపాడు

నార్మండీ యుద్ధరంగానికి చర్చిల్ వెళ్లడం ఇది రెండవసారి. మొదటి సారి జూను 12 వ తేదీన వెళ్లాడు. అప్పుడు మార్షల్ స్మట్స్, సర్ అలాన్ బ్రూక్, పీల్డ్సు కూడా ప్రధానితో వెళ్లారు. వచ్చేవారం కామన్సు సభలో ప్రధాని చర్చిల్ యుద్ధగమనాన్ని గురించి తాను స్వయంగా చూసిన విషయాలను తెలియజేస్తాడు. శనివారంనాడు చర్చిల్ కేన్సు వెళ్లి చూశాడు. చెర్బోర్గును కూడా చూశాడు.

"అసంతృప్తికరం"

నార్మండీలోని అమెరికన్ సేనలతో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి యుద్ధరంగపరిస్థితిని గురించి ఈవిధంగా వ్యాఖ్యానిస్తున్నాడు:

నార్మండీలో మిత్రసేనల పురోగమనం ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమం ప్రకారం జరగకపోవడం మాట నిజమే. ఫ్రెంచి రంగంలో మిత్ర పురోగమనం అసంతృప్తికరంగా వున్నదని ఇంగ్లండు, అమెరికాలలో కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈవిషయంలో కొంత జాగ్రత్త అవసరమని అమెరికన్ రంగంలోని ఉన్నత మిలిటరీ అధికారులు హెచ్చరిక చేస్తున్నారు.

యుద్ధగమనం అసంతృప్తికరంగావున్నదని కేవలం నిరాశావాదులు మాత్రమే చెప్పగలరు. యుద్ధరంగ పరిస్థితిలో నిరాశకు యెక్కడా అవకాశంలేదని ఈ అధి

2 వ పేజీ చూడుడు



స్కాప్ నగర పతనం

72 గంటల్లో వార్సాపై విజృంభణ?

మాస్కో, జూలై 23: స్కాప్ పట్టుబడిందని మార్షల్ స్టాలిన్ ప్రకటించాడు. ఈ నగరాన్ని, ఓస్ట్రావ్ పట్టణాన్ని తాము ఖాళీచేసినట్లే ఒక అధికారప్రకటనలో జర్మనులు తెలుపుతున్నారు.

బగ్ నది ఎగువను పడమట లుబ్లిన్ పట్టణాన్ని రష్యనుదళములు చేరినవని జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది. ఈ పురపీఠులలో సంఘర్షణలు జరుగుతున్నవని సోవియట్ ప్రకటన.

బ్రోడీకి పైరృతిక చక్రబంధంలో చిక్కిపోయిన జర్మన్లను పట్టేసి, శత్రునిశ్శేషం చేయడమైనదని రష్యన్ ప్రకటన తెలియజేస్తున్నది. పట్టుబడిన సైనికులు, ఆఫీసర్ల సంఖ్య మొత్తం 15,000 వుంటుంది.

ఇక్కడికి సమీపంలోని అనేక ప్రదేశాలలో సోవియట్ దళములు జయప్రదంగా పురోగమిస్తూ వందలకొలది జనపదములను స్వాధీనం చేసుకుంటున్నవి.

స్కాప్ నగరం జర్మను హస్తగతమై వుండిన కడపటి ప్రదేశం. ఇది లట్వియా సరిహద్దులో చాల ముఖ్యమైన ప్రదేశం. ఇక బాల్టిక్ రంగంలో సోవియట్ సేనలు ద్విగుణీకృతోత్సాహంతో విజృంభించగల పురికాకు నేరుగా వెళ్లగల్గడానికి కల ఆటంకము తొలగింది ఇక తూర్పు ప్రష్యాపై త్రిముఖంగా దెబ్బతీయడానికి రష్యనులకు అవకాశం గలదు స్కాప్ 5 పెద్ద రైలు మార్గాలకు కూడలి. స్కాప్ పతనాంతరం, రష్యను సైన్యం సాన్నదివైపుకు, క్రాకోనగరంవైపుకు పురోగమిస్తున్నది. 1939 సంవత్సరానికి ముందటి సోవియట్ భూభాగమంతా ఇప్పుడు శత్రు (జర్మను) నిశ్శేషమైపోయింది.

ఇక 2 గంటలలో, వార్సాపై విజృంభించేతదూరం రష్యనుసేనలు పొగలవేమో చూడవలసివున్నది.

జర్మను నష్టాలు 'ప్రావ్‌డా' అంచనా

మాస్కో, జూలై 23: రష్యా - జర్మనీ యుద్ధం ఆరంభమైనది మొదలు రష్యారంగములో కేంద్రీకృతమైన జర్మను బలంలో

4 వంతులు నాశనమై వుంటుందని 'ప్రావ్‌డా' అంచనా.

ల్వోవ్ నగరాన్ని రష్యన్లు చేరారు

లండను, జూలై 23: ల్వోవ్ (పోలండ్) నగరాన్ని రష్యన్ అగ్రదళాలు చేరినవని జర్మన్ వార్తా సంస్థ ప్రకటించింది.

దక్షిణ హెూనాన్‌లో చైనా పురోగమనం

బర్మారోడ్డులో నిరోధము

చుంకింగ్, జూలై 23: చైనా బలములు దక్షిణ హునాన్‌లో హెంగ్యాంగ్ వెలుపలి రక్షణశ్రేణి ప్రాంతంలో మరి కొంత దూరం పురోగమించినవి. ఈ పట్టణం చాల ముఖ్యమైన రైల్వే కేంద్రం. లుంగ్‌లింగ్ - నింగ్‌షి నగరముల మధ్య బర్మా రోడ్‌లో అడ్డగట్ట జయప్రదంగా పడిందనీ, లుంగ్ లింగ్‌లోని జపానుసైన్యాన్ని తూర్పు నుండి కేటాయింపు చేయడమైనదనీ చైనా అధికారప్రకటన తెలియజేస్తున్నది.

క్రొత్త హెూం మెంబరు

న్యూఢిల్లీ, జూలై 23: తాత్కాలికంగా హోం మెంబరుగా వుండిన సర్ థామ్సన్ గారి నుంచి ఆర్. ఎఫ్. మూరీగారు హోం మెంబరుగా ఇవాళ చార్జి తీసుకున్నారు.

ఎస్కేవద్ద జర్మన్‌దాడులు

ఓర్మికితూర్పుగా మిత్రటాంకుల కేంద్రీకరణ

లండను, జూలై 23: ఓర్మికి తూర్పుగా మిత్రసేనలు 1000 టాంకులను కేంద్రీకరించినవనీ, బ్రిటిష్ రెండవసైన్యం త్వరలోనే కొత్తదాడిని ప్రారంభించబోతున్న దవడానికి వేనకు వేలు చిహ్నాలు కనిపిస్తున్నవనీ జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది.

కేన్‌కు ఆగ్నేయంగా మిత్రసేనలు తమ శ్రేణిలో ఒకచోట గండికొట్టినవని కూడా ఆదివారంనాటి జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది.

కేన్ రంగంలో ఓర్మినదికి తూర్పుగా మిత్రసేనలు ఎటావాగ్రామంనుంచి జర్మన్ సేనలను పూర్తిగా తరిమివేసినవని జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. ఈ ప్రకటనలో వున్న మిగతా విశేషాలు ఇవి: ఎటర్విల్లికి ఆగ్నేయదిశగా మిత్రసేనలు పురోగమించినవి. బోర్గువద్దను, వాన్స్‌వద్దను వున్న శత్రువైల్వేస్థానాలపై మిత్రవిమానాలు దాడులు జరిపినవి. బ్రెస్, ఫోలెట్‌లవద్ద వున్న కుతెరలు కూడా మిత్రవిమానదాడులకు గురి అయినవి. ఈ దాడులలో రెండు మిత్రవిమానాలు తిరిగి రాలేదు.

మిత్రసేనలు జర్మనులను తరిమివేసిన ఎటావాగ్రామం ఓర్మి తూర్పు ఒడ్డున కేన్‌కు 4 మైళ్లు వైరుతిశిగా వున్నది. మూర్టాట్ గ్రామం ఇటావాకు పశ్చిమంగా ఒక మైలు దూరంలో మాత్రమే వున్నది. ఈ రెండిటి ఆక్రమణతో ఓర్మినది ఒడ్డున వున్న రెండుమైళ్ల రక్షణస్థానాన్ని జర్మనులు కోల్పోయినవారైనారు. ఎటావా, కేన్‌ల మధ్య జర్మనుసేనలు ఇప్పుడు లేవనే తెలుస్తున్నది. ఓర్మినది రెండు ఒడ్డూ త్వరలోనే మిత్ర ఆధీనం క్రిందికి వస్తవి. ఎస్కే రంగంలో ఎస్కేగ్రామం యిప్పటికి చాలా రోజులముందే మిత్ర ఆధీనంలోనే వుంటూ వచ్చింది. దానినుంచి బ్రిటిష్ సేనలు ఖాళీచేసినవి. గత 36 గంటలలో నార్మండీరంగంలో పెద్దసంఘర్షణేదీ జరగలేదనే చెప్పవచ్చు. కేమాంట్—హూటాట్ టిల్లీరస్తాలో అధికభాగం బ్రిటిషువారి చేతులలోనే వున్నది. ఐతే, శత్రుసేనలు ఈ రస్తాను అతి సమీపంలోనే వుండడంచేత బ్రిటిష్‌సేనలు ఈ రస్తాను ఉపయోగించుకోడానికి వీలులేదు. సెయింటులో - బెర్గ్నీ - బాట్ రస్తా కూడా మిత్రవశమయే వున్నది. దీనిపై జర్మన్ ఫిరంగులు విధీ విరామం లేకుండా కాల్పులు సాగిస్తున్నందువల్ల, ఈ రస్తాపైగా సెయింటులో పట్టణంలోని అమెరికనులకు సహాయం పంపడానికి వీలులేకపోతున్నది సెయింటులోలోని అమెరికనులకు ఉత్తరదిశనుంచి సరఫరాలు పోతున్నవి. సెయింటులో - పెరీర్స్ - లేస్సే రస్తాలో తూర్పుదిశన వున్నకొన్ని భాగాలు అమెరికనుల చేతులలోనే వున్నవి. కాని ఈ రస్తా ఉభయులలో ఎవరికీ ఉపయోగపడదు లేదు.

ఎస్కే సమీపంలో జరిగిన జర్మన్ ఎదురుదాడులు మూడు తరిమివేయబడినవని 'సుప్రీమ్' కార్యాలయపు ప్రకటన. వాతావరణ పరిస్థితి చక్కబడుతున్నప్పటికీ, యుద్ధారంభి మేమీ కనబడడంలేదు. మూర్టాట్ ఆక్రమణతో ఒడన్-ఓర్మినదుల మధ్యవున్న జర్మన్ రక్షణస్థానం విచ్ఛిన్నమైపోయిందన్నమాట.

బాల్కన్‌రంగంలో సంఘర్షణలు

లండను, జూలై 23: బెల్‌గ్రేడ్ (యుగోస్లావియా) నగరంలో జర్మన్ సైన్యాలలో చీలిక వచ్చిందని ఒకవార్తవచ్చిందని యూరప్‌లోని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. బాల్కన్ రంగ సైన్యాధిపతి డెడెంజే కేంద్రాన్ని తిరుగుబాటుదారులు చుట్టుముట్టినని, 46 మంది జర్మన్ ఆఫీసర్లను చంపివేసినని అంటున్నారు. రాయిటర్.

హిట్లర్-ముసోలినీ సంభాషణలు

లండన్, జూలై 23: జర్మనీలోని ఇటలీసైనికదళములను తనిఖీ చేసి 5 రోజులు పర్యటన గావించి వచ్చి ముసోలినీ హిట్లరును కలుసుకొనెనని జర్మనీవార్తాసంస్థప్రకటన. ఉభయుల సంభాషణ అతి స్నేహభావంతో నడిచిందట.

పోప్ రాయబారం వహిస్తాడా?

రోమ్, జూలై 24: రోమ్ నగరంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:—

ఇటీవల జర్మనీలో ఏర్పడిన సంఘటనల ఫలితంగా పోప్ శాంతి ప్రతిపాదనలను గురించి దౌత్యం వహించడానికి యెంత వరకు అవకాశం వున్నదనే విషయాన్ని గురించి బారన్ ఎర్న్‌స్టు వైట్జెకెర్ (వాటికన్‌లోని జర్మనరాయబారి) పోప్ నగర ఉన్నతోద్యోగులతో చర్చించినట్లు తెలుస్తున్నది. ఏదైనా అనుకూలమైన పరిస్థితి ఏర్పడితే, పోప్ రాయబారం వహించడానికి పోప్‌కు అభ్యంతరం వుండకపోవచ్చునని తెలియజేయగా, పోప్ ముందు రాష్యాతో సంప్రతించనిదే ఇట్టి రాయబారం వల్ల ఫలితం వుండదని వైట్జెకెర్ చెప్పాడు. ఒకవేళ అవసరమైనట్లయితే, దౌత్యం వహించడానికి పోప్ జర్మనీ పరిస్థితి నిన్నరాత్రి బహు జాగ్రతగా పరిశీలించాడని కూడా తెలుస్తున్నది.

'భక్తివిశ్వాసాలు వుండవలెను'

లండన్, జూలై 22: "రిపైక్ కాబోయే ఆఫీసర్లు కొందరు ధర్మాన్ని అభిమానాన్ని మంటగలిపి, అమానవకరమైన మార్గాన్ని అవలంబించారు. భీరులు, బలహీనులు! జర్మను సైన్యాధిపతులలో చీలికవచ్చి, తన కనుకూలమైన పరిస్థితి ఏర్పడుతుందని శత్రువు ఆశపడరాదు" అని అంటూ, నూత్న జర్మనుసైన్యాధిపతి ఒక దీర్ఘప్రసంగంలో ఇంకా ఇలా తెలియజేశాడు:

"సైన్యాధిపతులలో ఆఫీసర్లలో చీలిక రాదని హిట్లరుకు, జర్మన్ ప్రజలకు నేను ఖండితంగా చెప్పగలను. హిండెన్‌బర్గు ఉపదేశమే సైనికులందరికీ అనుసరణీయమైనది. "భక్తివిశ్వాసాలే గౌరవానికి పునాదులు." జర్మనీ వర్ధిల్లుగాక! హిట్లర్ నియంతకు చిరాయురారోగ్యములు కలుగుగాక! అందరు లేచి కత్తి పట్టండి!"

హిట్లర్ భక్తిప్రమాణం

లండన్, జూలై 23: నూత్న జర్మన్ సైన్యాధిపతి కర్నల్ గుడెరియన్ హిట్లర్ భక్తిప్రమాణం గైకొనెనని జర్మన్ వార్తా సంస్థ తెలియజేస్తున్నది. హిట్లర్ పైహత్యాప్రయత్నం జరిగినతర్వాత మూడు రోజులకు ఈ ప్రమాణస్వీకారం.

ప్రాచ్యరంగంలోనుండీ, ఇటలీ రంగంలోనుంచీ మరెవరూ ఇట్టి ప్రమాణాన్ని గైకొన్నట్లు వార్తలేమీ లేవు. రాయిటర్

సంతృప్తికరమైన పురోగమనం

వాషింగ్టన్, జూలై 23: గ్వాంటీవి పై అమెరికానేనలు చెప్పతగిన విజయాలనే చేకొన్నవని సర్వసేనాని చెబుతున్నాడు. మూడురోజుల్లో 1958 సైనికుల నష్టం కలిగింది. 348 చనిపోయారు. 1200 గాయపడ్డారు.

బర్మాలో కుంభవృష్టి

యుద్ధచర్యల్లో మాంద్యం

సింహళం, జూలై 23: ఆగ్నేయ ఆసియా కమాండ్ ప్రకటన ఇల్లా చెబుతోంది: ఇంఫాల్ నుంచి టిడ్డింరోడ్డున ఇంతదూరము 32 మైళ్లు వచ్చాం. కాని గట్టిగా శత్రువు నిలిచి పోరుతావు కనిపించలేదు. వంతెనలు నాశనంకావటంవల్ల వడివరులు అడ్డురావటంవల్ల పురోగమనం సాగటంలేదు. ఒకసేన ఖూగాదాకా ఇప్పుడు టోర్బంగ్ దగ్గర మనం వున్నాం. ఉఖ్రుల్ నుంచి కాబావరకూడా శత్రువు కనిపించి కలియబడితేగా! పాలెల్ రంగంలో వానలు మునగానాం తేలనాంగా వున్నాయి. మిట్కినాలో 100 గజాలు ముందుకు పోయాం. చాలామంది శత్రువులనుచంపాం పాహాల్ - విన్చారస్తాన్ టాంగ్నినుంచి 7 మైళ్లు ముందుకు వెళ్లాం.

ఆ. ప్రె. యుద్ధలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు: టిడ్డింరోడ్డునుంచి కదనకుతూహలం మిడ్కునాకు మారింది. మూడుమైళ్ల లోపున వాంగ్మా మిత్రవశమైంది. మన అగుడుకోలేనంతగా వాడు టిడ్డింరస్తాన పరుగు లంకించుకున్నాడు.

ఇంఫాల్ - కొహిమా రస్తా విమోచనం





14 వ సైన్యం తీవ్రపోరాటఫలితంగా ఇంఫాల్ కొహిమాలోని శత్రువునుంచి స్వాధీనము చేసుకోబడింది. కొహిమాయుద్ధం ఆఖరుదశలో నీతోష్ణస్థితి ఏమీ అనుకూలంగా లేకపోయింది. అయినా మిత్రమండలిసేనలు ఒకవారములో 52 మైళ్లు పురోగమించాయి సైనికవృత్తరువులకోసరం కాచుకొనియున్న మిత్రసైనికదళం ఈ యుద్ధంలో ఎన్నో ప్రతిబంధకాలను ఎదుర్కోవలసి వచ్చింది. కొండలు, వాగులు, ఎత్తువల్లాలు ఇన్నింటినీ దాటి శత్రునిర్మూలనమును గావించినది. 14 వ సైనికదళం.

మహాత్ముని ఆరోగ్యం

పంచగని, జూలై 23: డా॥ గిల్డరుగారును, డా॥ గజ్జర్‌గారును నేడు మహాత్ముని పరీక్షించి ఈ క్రింది ప్రకటన గావించిరి:—

నేడు మేము గాంధిజీని పరీక్షించితిమి మొత్తంమీద ఆయన ఆరోగ్యము అభివృద్ధియైనట్లు కనిపించినది. ఆయన రక్తక్షీణస్థితి చాలవరకు తొలగి శరీరమునకు యెక్కువ రక్తము పట్టినది. రక్తపుపోటు నిలకడగానూ, సంతృప్తికరముగానూ వున్నది. విరేచనములలో కొంకిపురుగులు మున్నగు క్రిములు యింకా కనబడుచున్నవి. యిది వరకుకంటె మహాత్ముడు తన పనిని బాగుగా చూచుకొనగలుగుచున్నను అత్యవసరముగా చేయవలసిన పనిని మాత్రమే చూచుకొనుటయూ, తక్కిన పనిని విసర్జించుటయు కడుంగడు ముఖ్యమని మేము ఆయనకు సూచించితిమి.

గాంధి సఫ్రూ జయకర్ల సమావేశము

పంచగని, జూలై 23: సర్ తేజబహద్దూర్ సప్రూ, జయకర్‌గారలు మహాత్మునికలిసికొని మాటలాడినారు. కాని ఆగస్టు మొదటివారములో మహాత్ముడు పంచగని నుండి సేవాగ్రామ్ వెళ్లదలచు చుండుటచే వారిద్దరు మహాత్ముని కలిసికొను అవకాశము లేనట్లు కనబడుచున్నది. స్వ. వి.

మహాత్మునితో సింధు కాంగ్రెసు నాయకుని సంభాషణ

సింధు కాంగ్రెస్ నాయకుడగు శ్రీ ఆర్. కె సిధ్వాగారు నేడు మహాత్మునితో సంభాషించి బొంబాయికి వెళ్ళిపోయిరి. అ. ప్రె.

మంత్రిగారి కనీసధర్మం

పంచగని, జూలై 23: నేడు గాంధి మహాత్ముడు పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు యిట్లు చెప్పెను: —

ఒక సింధుశాసనసభ్యుని ఎన్నికల్లో పోటీపడుటకు పోజరుకాకుండ బలవంతముగా నిరోధించుటను సమర్థించుచు సింధు హోంశాఖ మంత్రి ఈ క్రింది విధముగా చెప్పినట్లు ప్రకటింపబడినది: "గాంధిమహాత్ముని విడుదలచేసినతరువాత భారతదేశమం దంతటను విప్లవోద్యమము తిరిగి ప్రారంభింపబడెనని యూ, దానిని నడుపు తరుణ్యనాయకులు మరల ప్రయత్నించుచున్నారనియు మాకు తెలియవచ్చినది" ఈ సందర్భమున సింధు మంత్రి మారియాటురోడ్డు బందిపోటు కేసులో విచారింపబడుచున్న ముగ్గురు ఖైదీలు కరాచీ చెరసాలనుండి తప్పించుకొనిపోయిన విషయమునుగూర్చి ప్రస్తావించి 'ఇదంతయు ఉద్యమమును ప్రారంభించు విధానము ననుసరించి జరుగుచున్నది' అని చెప్పెను.

విడుదలయైన తరువాత నేను కనుగొన్న సంగతులన్నియు సింధు హోం మంత్రి గావించినట్లు చెప్పబడుచున్న ప్రకటనకు కేవలము విరుద్ధముగా నున్నవి. అతనికి సంగతులు తెలిపినవారు సత్యమూర్తులను విషయములను తెలిపియుందురా? తనకు తెలిసిన విషయములను వివరముగా ప్రజలకు తెలుపుట ఆతని విధికాదా? ఉద్యమమును నడుపుచున్న ప్రముఖులెవ్వరు? ఈ ఉద్యమ స్వరూపస్వభావము లెట్టివి? కరాచీ చెరసాలనుండి ముగ్గురు ఖైదీలు తప్పించుకొనిపోవుటకును, ఇప్పుడు మరల ప్రారంభించుచున్నట్లు తాను తూలించుచున్న విప్లవోద్యమమునకును సంబంధమేమైన కలదా? అనువిషయములను ప్రజలకు తెలుపుట నారివిధికాదా? ఈ పేర్లను తెలుపుటయు, ఈ రాటికిని గల సంబంధము తెలుపుటయు నారి కనీసధర్మమైయున్నది. భారత స్వాతంత్ర్యమునకై నేను గావించుచున్న ప్రయత్నములను విఫలముగావించుటకు భారత స్వాతంత్ర్య ప్రతికూలురు ఈ ప్రకటనమును తమకు అనుకూలముగా ఉపయోగించుకొనునవకాశముండుటచే దానిని నేను గుర్తించుచున్నాను. లేనియెడల అసలుదానిని గుర్తించియుండెడివాడనే కాను శాంతియుతమను మార్గములద్వారా భారత స్వాతంత్ర్యమును సాధించుటకు నేనెంత పోరాడుచున్నానో సింధు హోం మంత్రి గూడ అంతపోరాడుచున్నాడని నమ్మవచ్చును.

2-వ పేజీ చూడుడు

కావలెను

విజయనగరం మహారాజావారి కాలేజీ హైస్కూలుకు S. S. L. C. యున్ను, విశారదయున్ను హిందీ పేష్టరు వచ్చే వేసంగివరకు కావలెను.

ఉపాధ్యాయులు కావలెను

గుడివాడ తాలూకా, యలకుర్రులోని శ్యామలా ఫ్రీ హైయర్ యెలిమెంటరీ స్కూలుకు సెలకు రు. 20-0-0 చొ॥న యిద్దరు సెకండరీ గ్రేడు టీచర్లు కావలెను. ఖాయపు ఉద్యోగము. వసతిగృహములు ఏర్పాటు చేయబడును.

వివరములకు వ్రాయుడు:—

స్కూలు మానేజరు.

మద్రాసు, ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి నోటిఫికేషన్

ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి 8-7-44 తేదీ నోటిఫికేషన్‌లోని 2-వ పేరాలో కొంత సవరణ ననుసరించి, మద్రాసు రాష్ట్రమునుండి వెలుపలికి చేనేత వస్త్రములను ఎగుమతిచేయు వర్తకులు, సదరు నోటిఫికేషనులో తెలియపరచిన రేటరను 1944 ఆగస్టు 20-వ తేదీకి మించకుండా ఆయా జిల్లాల టెక్స్టయిల్ కంట్రోల్ ఆఫీసర్లకు పంపవలెనని యిందు మూలమున తెలియపరచడమైనది.

(సం.) ఎస్. వెంకటేశ్వరన్,
ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరు.

నోటీసు

ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టు
అ. నెం. 12/44

వాది—ఘూపతి కృష్ణమూర్తి.

ప్రతివాదులు:—1. ఘల్లెంకొండు చిన్న వెంకటసుబ్బయ్య, 2. తంగిరాల రామయ్య, 3. ఘూపతి తొలకి కాంతమ్మ.

ఈనెలబరు 3 వ ప్రతివాది 1,2 ప్రతివాదులు శేఖర ప్రొద్దుటూరు తా॥ శ్రీ రామం కేతవరంగ్రామంకు చేరిన భూములను గురించి వ్రాయించివుండు 5-7-43 తేదీగల విక్రయదస్తావేజు అబద్ధమైన ప్రతిఫలము నకు, మోసవిధముగాను, కొల్యూషన్‌గాను వ్రాయించబడినది గనుక సదరు విక్రయం సదరు 3 వ ప్రతివాదితండ్రి అయిన లేటు తిరువేంగడత్తాన్ శెట్టియొక్క ఆస్తులకు ఆమె కాలానంతరం అసంతరావార్సులుగా వుండు వాదివగయిరాలను యెంతమాత్రంగాని చట్ట ప్రకారం వైండుచేయదని డిక్లేరేషనువగైరా పరిహారములు పొందుటకుగాను తేబడివుండే సదరు దావా 3 వ ప్రతివాది హాజరు అగుటకుగాను పైకోర్టువారివల్ల 3-8-44 తేదీకి ఆధరుగా వాయిదా వేయబడివున్నది అని యిందువల్ల యావన్మందికి తెలుపడమైనది.

ప్రొద్దుటూరు 21-7-44 | డి. క్రిష్ణరావు, బి.ఏ; బి.ఎల్. ఎం. రామస్వామయ్య బి ఏ. వాది వకీళ్లు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

బేల్‌మార్క్ డైమండ్ వర్క్స్
చెన్నై వజ్రములు
ఉన్నతమైన తయారింపు.
బ్రాంచెస్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

కీ॥ శే॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
కద్దరుబైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

"లివరైట్స్"
ఎల్లల కడుపులో బల్లవాడు

ఆంధ్రపత్రిక

చందా వివరాలు

ఆదివారంపత్రికతో సహా

సంవత్సరానికి	రు 26-0-0
6 మాసాలకు	13-8-0
3 మాసాలకు	6-12-0
1 మాసానికి	2-4-0

వారపత్రిక లేకుండా

1 సంవత్సరం	రు 20-0-0
6 మాసాలకు	10-4-0
3 మాసాలకు	5-4-0
1 మాసానికి	1-12-0

వారపత్రికమాత్రం

1 సంవత్సరానికి	రు 6-0-0
6 మాసాలకు	3-8-0

— చందాదారుల చందా మొత్తములో మిగులు ఈప్రకారం ఈనెల 20 వ తేదీనుంచి సరిచేయబడును.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ శు॥ పంచమి 1944 సం॥ జూలై 25 మంగళవారం

మ॥ పం సా 7-5 ఉత్తర రా 9-4 వర్జ్యం లే 5-30 మొ.

శు॥ షష్ఠి జూలై 26 బుధవారం

బు ష రా 8-58 హ రా 11-13 శే వర్జ్యం ఉ 8-6 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ శు॥ పంచమి
మంగళవారము

జర్మనీ, జపానులు

గతవారం బర్లిన్, టోకియో నగరాల్లో జరిగిన హత్యాత్నఘటనలు అక్షరాజ్య ప్రజలకు భయ, విస్మయాలనూ, అశేషప్రపంచానికి ఆశ్చర్యాన్నీ జనింపచేసినవి. జర్మన్ నియంతయైన హిట్లరును హత్యచేసే ప్రయత్నమొకవంకా, జపాను ప్రధాని టోజో మంత్రిపదవీ పరిత్యాగమొకవంకా, ఈ రెండూ ఇంచుమించు ఏకకాలంలో సంభవించడం కాకతాళీయమే కావచ్చు. కాని, గమనార్హం మాత్రం కాకపోదు. హిట్లరును హత్యచేయటాని కిది తొలిసారి కాదు. ఇదివరకు రెండు మారులు తప్పించుకొన్నట్టు, ఈ మారు కూడా స్వల్పగాయాలతో నాజీ నాయకుడు ప్రాణాలు దక్కించుకున్నాడు. అయినా, నాలుగైదేండ్ల క్రితం జరిగిన హత్యాప్రయత్నానికూ, నేటి సంఘటనకూ భేదం లేకపోలేదు. నాటికీ నేటికీ పరిస్థితులలో కూడా సామ్యం లేదు.

1939 లో హిట్లరును పట్టివగ్గాలు కేవు. హిట్లరు పట్టిందల్లా బంగారం. హిట్లరు రష్యను దుర్నిరీక్ష్యుడు; నిర్నిరోధుడు. 1944 లో హిట్లరు పతాకం అనేక రణరంగాల్లో నేల పొరలుతున్నది. హిట్లరుమాటల్లో జర్మను ప్రజలకే విశ్వాసం అంతరించింది. విజయం మాట ఎలావున్నా ప్రతిష్ఠకోసం పోరాడక తప్పని స్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో హిట్లరును తుదముట్టించటానికి పుద్యమించడం హిట్లరుపై జర్మనుల అసహనానికీ, తీవ్రమైన అసంతృప్తికీ చిహ్నమని అంగీకరించకతప్పదు. అంతేకాదు. ఇప్పుడు జరిగిన హత్యాప్రయత్నం సామాన్య హత్యకు లెవ్వరో తలపెట్టిన పుద్యమంగా తోచదు. ఉన్నతాధికారంలో వున్న జర్మన్ సైనికోద్యోగులే ఈ పనికి పూనుకోవటం వల్ల జర్మనుప్రజలేగాక, సైన్యంలో కొంతభాగమైనా హిట్లరుకు సుముఖులుగా లేరని వూహించవచ్చు. హిట్లరు నిర్బంధించబడినట్టూ, జర్మనీలో కొత్తప్రభుత్వ మేర్పడినట్టూ వెలువడ్డ వదంతులు ఖాయపడనప్పటికీ, దక్షిణ జర్మనీలో కొన్నిసైన్యాలు తిరుగుబాటు చేసినవనీ, బెర్లిన్, ఫ్రాంకుఫర్టునగరాల్లో అల్లరులు చెలరేగినవనీ, తూర్పు ప్రష్యాముఖ్యపట్టణమైన కోనిగ్స్‌బర్గులో సైనిక శాసనం అమలు జరపబడ్డదనీ వచ్చిన వార్తలు కేవలం నిరాధారమైనవి కావు. హత్యాప్రయత్నం విఫలమైనతరువాత, హిట్లరు చేసినప్రసంగంలో తనపై పన్నబడిన కుట్రనూ, కుట్రదారులనూ ఎంత చులకన చెయ్యడానికి ప్రయత్నించినా, హిట్లర్, గోరింగ్, అడ్మిరల్ డోనిట్జులు ముగ్గురూ జర్మను సైనిక, నావికవర్గాలకు చేసిన హెచ్చరికను బట్టి ఈ కుట్ర కేవలం స్థానికమనిగానీ, ఎవరోకొద్ది మంది వ్యక్తులకుమాత్రమే సంబంధించిందని గానీ నమ్మటానికి వీలు లేదు.

ఈ హత్యాప్రయత్నాన్ని ఆధారంగా జేసుకొని ఈ వ్యూహానికి మూలకారకులనే గాక, ప్రతికూలురని తనకు అనుమానం కలిగిన నారందరినీ హిట్లరు రూపుమాపవచ్చు. జర్మనీలోనూ, ఆక్రమిత దేశాలలో కూడా ఇటువైపు నాజీ పాలన మరింత కఠినంగా అమలు జరపబడవచ్చు. చండశాసనుడైన హిమ్లరుకు అధికారం వొప్పగించడం దీన్నే సూచిస్తున్నది. తాత్కాలికంగా హిట్లరీ తిరుగుబాటును అణచిపెట్టగలిగినప్పటికీ, యాదవకుల నాశనానికి మునలం పుట్టినట్టు మొన్నటి సంఘటనతో నాజీపతనానికి జర్మనీయందే అంకురార్పణ జరిగిందని చెప్పవచ్చు. శత్రురాజ్యాలలో తామింతవరకు చేస్తూవచ్చిన ప్రచారం ద్వారా మిత్రమండలివారిట్టి పరిస్థితులనే సంకల్పించారు. మిత్రప్రచారం ఇంతవరకు ఫలించింది. తూర్పు రంగంలో రష్యనులు సాధించగలుగుతున్న విజయపరంపరలకు తోడు, పశ్చిమరంగంలో కూడా ఆంగ్లో-అమెరికనులు విజయోత్సాహంతో పోరుసలిపినపక్షంలో, విపరీతపరిస్థితులవల్ల అసలే కలవరపడి వున్న జర్మనులు మరింత ధృతిచెడినవారై, సంధికి కాళ్లు చాచవచ్చు. తద్వారా అనుకొనిన దానికంటె ముందుగానే యుద్ధం ముగింపుకు రానవచ్చు.

ఐరోపాలో జర్మనీస్థితేగాదు, ఆసియాలో జపానుపరిస్థితికూడా దినదిన క్షీణదశను సూచిస్తున్నది. జపానులోనూ, ఇండియా—సరిహద్దులలోనూ జపానుకు వాటిల్లిన తీవ్ర పరాజయాలవల్ల 1940నుంచి జపాను ప్రధానిగా వుండి అనేక విజయ సంరంభాలకు కారకుడైన టోజో తనపదవిని పరిత్యజించవలసివచ్చింది. జపానులో ఏర్పడిన నూతన మంత్రివర్గం యుద్ధప్రక్రియలో ప్రధానమైన మార్పేమీ వుండదని ప్రకటించినప్పటికీ, ఐరోపాలో మిత్రరాజ్యాలు విజయాన్ని కైవసం మొనర్చుకొన్నట్లయితే, అచిరకాలంలోనే జపాను యుద్ధంలోనించి తరలిపోకతప్పదు.

ఇండియా - అమెరికాల కలుపు టెలిప్రింటరు

ఆగస్టు సరికి స్థాపించబడును

20 కోట్ల స్కీము పూర్తికానున్నది

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, జూలై 23: దూరదేశాలను నగరాలను కలిపే టెలిప్రింటరు వార్తా ఏర్పాటులకై రెండేండ్లక్రిందట ఇండియాప్రభుత్వానికు మంజూరు చేసిన రూ 20 కోట్ల స్కీము 1945 అంగంలోగా పూర్తికానున్నది. ఈ స్కీము ఒక భాగం తరువాత నొక భాగంగా పూర్తియగుచున్నది.

ఢిల్లీ - బొంబాయికు టెలిప్రింటరు ఏర్పాటులు ముందుగ పూర్తియై యిపుడు పడి యెక్కువ చేయబడినవి. కలకత్తా - ఢిల్లీల కలుపుచు త్వరలో టెలిప్రింటరు ఏర్పాటులు చేయబడును. ఈ స్కీము ప్రకారం ఇండియాలో అన్ని ముఖ్యనగరాలు యీ వార్తా రవాణా యేర్పాటులతో కలిపివేయబడును.

లండను అమెరికాలు గూడ ఇండియాతో యీ ఆగస్టు ఆఖరులోగా కలిపివేయబడును. ఇది గూడ 20 కోట్లస్కీములో చేరింది. రైల్వేలకు ప్రత్యేక యేర్పాటులు గలవు. వారి స్కీము ఖర్చు $2\frac{1}{4}$ కోట్లు. 86,000 మైళ్ల రాగితివ్వ ఉపయోగించుచున్నారు.

అంతర్జాతీయబ్యాంకు పాలసీ

బ్రెటన్‌వుడ్స్, జూలై 23: ప్రపంచ ఆర్థిక సభ నిర్ణయానుసారం ఏర్పడగల అంతర్జాతీయ బ్యాంకు, సభ్యులైన దేశాల రాజకీయములలో జోక్యం కలిగించుకోదు. ఆయాసభ్యుల రాజకీయములవలన బ్యాంకు వ్యవహర్తల ప్రవర్తన నిర్ణయం కాదు.

రాయిటర్.

విధ్వంసచర్యలకు ప్రాతికూల్యం

1 వ పేజీ తరువాయి

ఈ సందర్భమున నేను మరియొకవిషయముగూడ చెప్పదగును. అది యేదనగా, మనస్సుకు ఆందోళన హెచ్చుగానున్న ఈ సమయములో, పత్రికల ద్వారానూ, కాంగ్రెసువారితోను తదితరులతోను జరుపు సంభాషణలద్వారానూ నేను విధ్వంసనము మున్నగు చర్యలకు సంపూర్ణముగా విముఖుడనని చాటుటకు ప్రయత్నించుచుంటిని. శాసనోల్లంఘనమును ప్రారంభించునవకాశము నా కెన్నడును లభించియుండలేదనియు, అ. భా. కా. సంఘువారు నాకొసంగిన అధికారము నా నిర్బంధముతో నంతమయ్యెననియు, ఆరోగ్యకారణములచే విడుదలయైన మీదట తిరిగి అట్టి అధికారము నాకు సంక్రమింపదనియు స్పష్టముగా, నిర్ద్వంద్వముగా తెలిపియుంటిని. ఈ కారణముచేత శాసనోల్లంఘనమే విప్లవోద్యమముగా వర్ణింపబడెనని ఊహించినను—ఈ మాటను నే నెంతమాత్రము అంగీకరింపను—ఈశాసనోల్లంఘనమును సైతము కాంగ్రెస్ పక్షమున జరుపవీలులేదు. ఐనను కేవలము శాంతియుతమగు కాంగ్రెస్ సాధారణ కార్యక్రమముపై ప్రభుత్వమువారు నియమ నిషేధములు విధించినప్పటికి అట్టి కార్యక్రమము సాగుచునే యుండవలెననిగూడ నేను చెప్పియుంటిని. కనుక నాసూచనలకు సుముఖత్వము చూపు ఉద్దేశ్యము ప్రభుత్వమువారికి వున్నయెడల ఇట్టి కార్యక్రమమునకు అనగా 1942 సంవత్సరము ఆగస్టుకు పూర్వము ప్రతిమాసము జరుగుచుండిన పతాకా వందనోత్సవములు, సభలు మున్నగువానికి వారు ఆటంకము కలిగింపకుండుట సంభావ్యము. ఆ. ప్రె.

రెండవ రంగం

(1-వ పేజీ తరువాయి)

కారుల అభిప్రాయం. మిత్రసేనల పురోగమనాన్నిగురించి వ్యాఖ్యానించే ముందు ఈ 3 ముఖ్యాంశాలను దృష్టిలో వుంచుకోవాలని వీరు కోరుతున్నారు.

(1) ముందు నిర్ణయించుకున్న కార్యక్రమంతా సేనలకు సరఫరాఅయ్యే యుద్ధసామగ్రిపై ఆధారపడింది. అంచేత ఆనాటి అంచనాలన్ని ఉజ్జాయింపుగా వేసినవే. ఎంతశ్రద్ధగా పురోగమించినా మిత్రసేనలకు సరఫరాలు లోటులేకుండా వుండగలదని ఊహించి వేసిన అంచనాలవి.

(2) జర్మనులు ఏవిధంగా ఎక్కడ ప్రతిఘటించేదీ ఆలోచించకుండా వేసిన అంచనాలు అవి. జర్మనులు గబగబా తిరోగమించి తీరానికి దూరంగా ప్రతిఘటిస్తే అధికభూభాగం మిత్రవశమయేది. తీరంలో మిత్రసేనలు దగ్గరగానే ప్రతిఘటిస్తే పురోగమనం తక్కువవుతుంది.

(3) చరచకా ముందుకు పురోగమించనమే మిత్రసేనలు లక్ష్యంగా పెట్టుకోలేదు. జర్మన్ సైనికబలాన్ని నాశనంచేయడమే మిత్రసేనల ప్రధానలక్ష్యం.

సాంఘికపరిష్కార సూచనలు

విమర్శలకు రాజాజీజవాబు

మద్రాసు, జూలై 22: ఓరియంటుప్రెస్ పత్రికకు ప్రత్యేకంగా సి. రాజగోపాలాచారిగారు యీ క్రిందిరీతిగా తమ అభిప్రాయములను విశదీకరించి చెప్పిరి:—

నేను కొన్ని సమాధాన పరతులను సూచించియున్నాను వీనిని జిన్నాకు నేను అందజేయుటలో అవలంబించిన వ్యవహార పద్ధతిని మాత్రమే చాలామంది కర్షించి విమర్శించుచున్నారు. కాని, నేను సూచించిన పరతుల మంచి చెడ్డలను పరిశీలించుటకు కొందరును పూనుకొనుటలేదు. నేను సూచించిన పరతులు అంగీకరింపబడినట్లయితే, భారతదేశానికి స్వాతంత్ర్యము అతి శీఘ్రంగా లభించగలదు. ఇటీవల పత్రికలలో నా సూచనలనుగూర్చి అనేక వ్యాఖ్యానాలు, విమర్శలు జరిగినవి. వానికన్నింటికిని నేను ప్రత్యుత్తర సమాధానములు నొసంగలేదు. ప్రస్తుతం మనదేశంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులవల్ల వాదతర్కములు చేసే తత్వం ప్రజలలో ఎక్కువైంది.

జిన్నా ఆమోదించియుండవచ్చును

నా సూచనలను గాంధీజీ ఏవిధంగా తన పట్టుకు తాను ఆమోదించియుండెనో ఆవిధంగనే జిన్నా కూడా ఆమోదించియుండవచ్చును. కాంగ్రెసు మహాసభ యొక్క సమ్మతికొరకై అటు పిమ్మట గాంధీజీ కృషిచేయవచ్చును. అదేరీతిగా లీను వర్కింగుకమిటీ సమ్మతి పొందుటకై జిన్నా ప్రయత్నించవచ్చును.

1942 సం॥ మేనెలలో జిన్నాగారి పేర నిర్బంధంలో ఉన్న గాంధీజీ లేఖ వ్రాసియుండెను. కాని, జిన్నాగారికి వ్రాసాయి దానిని అందజేసి యుండలేదు. తనకు ఆ లేఖను అందజేయనందుకు జిన్నా కూడా సంతోషించి యూరకుండెను. ఇటువంటి పరిస్థితులలో ఇక రాయబారాలవల ప్రయోజనం లేదనుకున్నాను. నా అధికేషణ తీవ్రంగా తెలియజేస్తూ జిన్నాకొక తంతివార్తను పంపించాను. నా అధికేషణ తంతివార్త వల్ల కూడా జిన్నాగారి తత్వంమారలేదు.

గాంధీజీ నా సూచనలను ఆమోదించినప్పుడే ఆ విషయమును నేను లోకానికి ఎరుచేత వెల్లడించలేదని కొందరు ప్రశ్నిస్తారు. గాంధీజీతో కలిసి పనిచేయ్యకుండా నేను విడిపోయి యుంటిని. జిన్నాతో నేను రాజీపడుటకు ప్రయత్నించుచుండినందున చాలామంది కాంగ్రెసువాదులు నన్ను నిందించుచుండిరి. అటువంటి పరిస్థితిలో నాసమాధాన పరతులను గాంధీజీ ఆమోదించినట్లుగా నేను ప్రకటించినట్లయితే, నన్ను నిందించిన వారందరికి అట్టి ప్రకటన బ్రహ్మాస్త్రమువలన పనిచేసేది కాని నేను అటి పనిచేయలేదు. ఎందువల్ల ననగా, అప్పుడు గాంధీజీ నిర్బంధంలో వున్నాడు నాసూచనలను గాంధీజీ యేవిధంగా ఆమోదించగల్గెనో లోకానికి సమాధానం చెప్పగల స్థితిలోలేదు. గాంధీజీ నాసూచనలను ఆమోదించాడని నేను అప్పట్లో ప్రకటించియుండినట్లయితే, నా చర్యను నేను సమర్థించుకొన్నట్లనును. కాని అప్పట్లో జిన్నాగారి వైఖరిని చూడగా నా ఆత్మ సమర్థనవల్ల కలిగే ప్రయోజనం కూడా నాకు కన్పించలేదు.

గాంధిజీ నిర్బంధవాసంలో ఉన్నప్పుడు దీర్ఘోపవాసం చేసియుండెను. అప్పుడు ఆయనతో నేను యీ సూచనలను గూర్చి మాట్లాడియుంటిని. అయితే, ఆయనకు తెలియని కొత్త విషయములను ఆయనకు నూరి పోసితినని భ్రమించ కూడదు. ఆయనకు యిష్టంలేని విషయం ఆయనతో చర్చించితినని అనుకోకూడదు. ఆ ఉపవాస సమయంలో తనతో ఏమైనా వ్యవహారములను చర్చించుటకు ఎవరు ఆయనవద్దకు రావలెనని కోరుచున్నారో తెలియజేయవలసినదని గవర్నమెంటువారు ఆయనను అడిగారు. హిందూమహమ్మదీయ సమస్యను గూర్చి చర్చించుటకై నేను మాట్లాడవలసిరమ్మని గవర్నమెంటుకు గాంధీజీ తెలియజేసెను. అప్పుడు కర్నలు భండారీగారికి గాంధీజీ యిట్లు వ్రాసెను:- "సాంఘిక సమస్యా పరిష్కారము విషయమై నాతో మాట్లాడుటకు అనుమతి యిప్పించవలెనని రాజాజీ గవర్నమెంటు వారికి విజ్ఞాపించుకొన్న యెడల, అతనితో నేను మాట్లాడగోరుచున్నాను" అని గాంధీజీ వ్రాసెను. ఆవిషయమును ఆయనతో చర్చించుటకు అట్టి ఆహ్వానమును, అట్టి మరతు నిబంధనలన్నూ లేవని ప్రభుత్వమువారు అన్నారు. రాజకీయనిర్బంధితునితో రాజకీయవ్యవహారములను నేను అట్లా మాట్లాడగల్గితినని కొందరు శంకించారు, అట్టివారికి సమాధానముగా ఆ సందర్భ విశేషములను వివరించాను.

నేను ఏవిధంగా యీ సమాధాన మరతు సూచనలను నివేదించితిరనే విషయమై యీ వివరములను మననిచేశాను. మరతు సూచనలను నేను ఉపసంహరించుకొన్నానని కొందరు అనుచున్నారు. కాని యిక్కడ నా మరతు సూచనలను నేను ఉపసంహరించుకోలేదు. ప్రజలు ఆ సూచనలను గూర్చి బాగా ఆలోచించి విమర్శించవలెననియే కోరుచున్నాను.

జాతీయ ప్రభుత్వము

డా॥ అంబేడ్కార్ భయం

బొంబయి, జూలై 23: "తటస్థమైనప్పటికి గాంధిగారు సాంఘిక సమస్యాపరిష్కారమునకు పూనుకొన గడంగినందులకు వారు సంతసము పడుచున్నది. సాంఘిక పరిష్కారము జరిగినగాని జాతీయప్రభుత్వ మేర్పడజాలదని గాంధిగారు గ్రహించిరి." అని హైకోర్టులో పనివారికిని యజమానులకును మధ్య వర్తిత్వముచేయుట అధికారిగా నియమింపబడిన డి. జి. బాదవ్‌గారి గౌరవార్థము షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను వారు గావించిన విందులో నుపన్యసించుచు ఇండియా ప్రభుత్వ కార్మికశాఖ సభ్యుడగు డా॥ అంబేడ్కారుగారు చెప్పిరి. "పర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఈ దేశము వచ్చిన సమయమున జాతీయ ప్రభుత్వ మేర్పడియుండిన బ్రిటిషు ప్రభుత్వమువారు దానిని గౌరవించియుండెడి విధమున ఇప్పుడేర్పడు జాతీయప్రభుత్వమును బ్రిటిషు ప్రభుత్వమువారు గౌరవింపరు. సాంఘిక సమస్యాపరిష్కారమునకై గాంధిగారును, శ్రీ రాజగోపాలాచారిగారును గావించిన సూచనల స్వరూపముకంటె అసూచనలను నిష్కపటముగాను హృదయపూర్వకముగాను అమలు చేయుట యెక్కువ ముఖ్యము. ఇతర మైనారిటీలను, షెడ్యూల్డు తరగతులను వదలివేసి కాంగ్రెసువారును, ముస్లిమ్‌లీగు వారును జాతీయప్రభుత్వ మేర్పరుచు నవకాశము కలదు. ఇట్టిది అటస్థింపకుండ నేను చర్యలు గైకొన బోవుచున్నాను" అని డా॥ అంబేడ్కారుగారనిరి. (అ. ప్రె)

గాంధిమహాత్ముని సూచనలు

సర్ హోరిమీ మెహతా విమర్శ

బొంబాయి, జూలై 22: ప్రతిష్టంభనా పరిష్కారమునకు మహాత్ముడు గావించిన సూచనలను విమర్శించుచు సర్ హోరిమీ మెహతాగారిట్లు చెప్పుచున్నారు:—

కేంద్రమున జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలసి యున్నది. మిత్రమండలి యుద్ధప్రయత్నమునకు తోడ్పడెదనని మహాత్ముడు స్పష్టముగా వాగ్దానము గావించెను. ఈ వాగ్దానము, పరిష్కారమునకై నిజముగా ఆతురతజెందుచున్న రాజప్రతినిధికి సంతృప్తి కలిగింపవలెను. ఇంక భారతస్వాతంత్ర్యవిషయమునకు: ఆలోచనాపరుడెవ్వడు భారతస్వాతంత్ర్యమును నిరాకరించునని గాని, ఆలస్యము చేయుననిగాని నేను నమ్మజాలను. యుద్ధానంతరము భారతదేశమునకు స్వాతంత్ర్యమొసంగెదమని బ్రిటిషువారు గావించిన వాగ్దానము హృదయపూర్వకమైనదే యని నేను నమ్ముచున్నాను. ఒకవేళ అది హృదయపూర్వకమయినది కాకపోయినను మిత్రమండలిలో చేరియున్న 33 దేశములవారు గావించుచున్న స్వాతంత్ర్య పోరాటము విజయవంతమగుటవల్ల కలుగు ఫలితములు భారతదేశమునకుగూడ సంక్రమింపక తప్పదు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు విడుదలరాయ బారములకనువగు పరిస్థితులను నెలకొల్పుటమాత్రమేగాక, ప్రభుత్వమువారి సదుద్దేశ్యములను ప్రపంచమునకు చాటును.

మహాత్ముని సూచనను ప్రభుత్వమువారు అంగీకరించుటకు రెండుప్రతిబంధకములు కలవు. (1) సూచన చాల ఆలస్యముగా చేయబడినది. (2) మహాత్ముడు తిరువాత గావించిన ప్రకటన మొదటి ప్రకటనను స్పష్టముచేయుటకు బదులు దానిని మరింత అస్పష్టము చేయుచున్నది మొదటి ప్రకటనే నిర్ద్వంద్వముగా నున్నది. దానికి వివరణమే అవసరములేదు (అ. ప్రె.)

వాణిజ్యవేత్తల సమావేశం

బొంబాయిలో జరుగుతుంది

న్యూఢిల్లీ, జూలై 22: ప్రభుత్వవాణిజ్యశాఖ ప్రతినిధులు, వాణిజ్యపరిశ్రామిక ప్రతినిధులు సెప్టెంబరు మధ్యలో బొంబాయిలో సమావేశమౌతారు. యుసైటెడ్ కింగ్‌డంకమర్షల్ కార్పొరేషను వ్యవహారాలు చర్చిస్తారు. జూన్‌లో జరగవలసిన సభ భారతవాణిజ్యసంఘువారి కోర్కెపై అప్పటికి వాయిదావేయబడింది. వాణిజ్యసభ్యులు సర్ అజీజుల్‌హక్, కార్యదర్శి పిళ్ళైగారలు ఆగస్టు 5-వ తేదీన కలకత్తా వెళ్లుచున్నారు. వాణిజ్యవిషయాలు అనేకం చర్చించుచున్నారు. బాయింటు సెక్రటరీ సర్తాజ్ కర్ గారు ఒకవారం వుండటానికి బొంబాయి వెళ్లుచున్నారు. అక్కడవారు కాన్యాపారం ఎగుమతి వ్యాపారం మున్నగు విషయాలు చర్చిస్తారు. (స్వ వి)

మదరాసు నగల వ్యాపారస్థుల సంఘం

4 వ వార్షిక సమావేశము

మదరాసు, జూలై 24: మదరాసు నగలు వజ్రాల వ్యాపారస్థుల సంఘం వార్షిక సమావేశం నిన్నను నాదెళ్ల సంపత్తు చెట్టిగారి అధ్యక్షతను జరిగెను. జలగం రామకృష్ణ నాయుడుగారు వార్షిక నివేదికను చదివిరి. వస్తుక్రయంపన్ను యీ వ్యాపారానికిగూడ ప్రభుత్వంవారు వర్తింపజేసినందుకు, దాన్ని తొలగించాలనిఎంత ప్రయత్నించినను లాభం లేకపోయిందనియు, యీ పన్నువలన వ్యాపారం రాష్ట్రం వెలుపలకు పోయి, బయట వర్తకులు ఎక్కువ లాభం పొందుచున్నారనియు చెప్పిరి. ఈ విషయమున యింకను ఆందోళన చేసి గవర్నరు వద్దకు రాయబారం వెళ్లవలచితిమనియు చెప్పిరి. సంఘంవారు మధ్యస్థం తూనిక యేర్పాటు చేసిరనియు, దానివలన నెలకు 300 పైగా రాబడి వస్తున్నదనియు, సంఘానికి ఖర్చు నెలకు రు 300 అగుచున్నదనియు నివేదికయందు తెలుపబడెను.

సభ్యులసంఖ్య యీ వత్సరం 87 నుండి 164 వరకు పెరిగెను. నివేదిక అంగీకరించబడెను.

ఈ సంఘము ఆంధ్ర వాణిజ్యసంఘమునందు చేరెననియు, యీ సంఘ ప్రతినిధి ద ఇ. వాణిజ్యసంఘం కౌన్సిలునందు చేర్చుకొన బడెననియు యీ రెండు సంఘ శ్రేయోభివృద్ధి సూచకము లనియు అధ్యక్షులు తెలిపిరి.

జమన్లాలు కొఠారిగారు అధ్యక్షులుగను జలగం సుబ్రహ్మణ్యం నాయుడుగారు తిరిగి కార్యదర్శులుగను ఎన్నుకొనబడిరి.

కస్తూరి బాని ధి

మదరాసు ఆంధ్రసంఘం

పై సంఘసభ 26 వ తేదీ బుధవారం 6 గం. శ్రీ బులుసు సాంబమూర్తిగారియింట (89, వీరభద్రవీధి) మైలాపూరు నందు జరుగును.

మోటారు దొంగతనం

జె. జె. బాటిలువాలా గారు తమ మోటారు ఎం. ఎస్. వి. 2242 కానిమరా హోటలు వాకిట్లో 22 రాత్రి ఉంచగ ఎవరో ఎత్తుకపోయిరని పోలీసుకి రిపోర్టుచేసిరి.

బ్రిటన్ను నమ్మలేము

మాంబళం యువజనసంఘమునందు ఆదివారంనాడు సి. ఎన్. ముత్తురంగముదల్యారు గారు ఉపన్యసించుచు, జాతీయప్రభుత్వము స్థాపించుటగాని, హిందూముస్లిము సఖ్యత కుదురుటగాని జరుగునని నమ్మలేము. ఇండియా పట్ల బ్రిటనుకి సుహృద్భావం లేదు. కావున స్వాతంత్ర్యం కోరకై యెంతేని త్యాగము చేయుటకై సిద్ధంగానుండాలని తెలిపిరి.

స్పెషలు ప్రెసు అడ్వైజరుగ నియమింపబడిన టి. ఎ. వి. నాథనుగారికి వి. బ. ఎం. రామనుగారు, శ్రీ మ్రుటుమెంటు సంఘ కార్యదర్శి సన్మానాన్ని కావుమరా హోటలులో విందు చేసిరి.

మదరాసు కార్పొరేషను కార్మికులకు నెలకు రూ 12, బాలురకు రూ 7 కనీవు భత్యాలివ్వాలని కార్మిక ఉపసంఘంవారు సిఫారసు చేసిరి.

మాంబళం సన్మార్గ సంవర్ధని సభకు సర్ సి. పి. రామస్వామయ్యరుగారు, తిరువాంకూరు దివానుగారు దేవాలయం కట్టించుటకై రూ 525 విరాళము నొసంగిరి.

చిత్తూరు జిల్లాలో బంగారు గని

బొంబాయి, జులై 22: మరియొక బంగారుగని భారతదేశముయొక్క స్వర్ణసంపదను హెచ్చించుచున్నది. ద. కోలారు బంగారుగని ఒక శతాబ్దముక్రింద కనిపెట్టబడినను, దానిని త్రవ్వి బంగారు తీయు ప్రయత్నము లనేకములు విఫలమగుటచే నిష్ప్రయోజనమైనదిగా వదలివేయబడెను. 1942 సం॥ మున ఒక కంపెనీవారు పైన్యముచేసి ప్రారంభించిన నూతన ప్రయత్నములు ఫలప్రదమైనవి. ఈగనినుండి బంగారు విశేషముగా లభించుటకవకాశములు ఈ గని చిత్తూరు జిల్లాలో, ప్రసిద్ధిగాంచిన కోలార్ బంగారుగనిని ఆనుకొని దక్షిణకోలార్ అను పేర బరగుచున్నది. కోలార్ బంగారు గనులలో ఉత్పత్తి యగునంత బంగారము కొలక్రమేణ ఈగనిలో ఉత్పత్తి కాగలదని చెప్పుచున్నారు. (అ. ప్రె)

సింగరేణి బొగ్గుగనులు

నైజాం ప్రభుత్వ పరం

సింగరేణి బొగ్గుగనులు నైజాం ప్రభుత్వ పరమైనదని మీజాన్ పత్రిక తెలియజేస్తున్నది.

సౌందర్యము బహిర్గతమగుట

మీ చర్మముకింద యెంతటి సౌందర్యము అణగియున్నదో మీకు తెలియునా? ప్రతిదినము తప్పకుండ మిక్కిలి సులభమార్గమైన యీగోద్రెజ్ నెం. 2 సబ్బు వాడినచో మీ శరీరమంతటను అణగి యున్న మంచి సౌందర్యము బహిర్గతమగును. చర్మమునకు వలె చేయుచర్యలు యీసబ్బులో యేమాత్రమేవు. సౌందర్యవృద్ధికి ప్రకృతి సిద్ధమగు దోహదమొసగు ముబ్బరమును వనస్పతి నూనెల సమ్మేళనముతో గోద్రెజ్ నెం. 2 రు సబ్బు తయారుచేయబడినది. అది శరీరమును మృదువగు ఆరోగ్యవంతమగా నుంచును. మృదువై అందమైన దానినరుగును చర్మమునైరుద్ధి కడిగినయెడల శరీరము నవశక్తిమ కుసుమ కోమలమగు మార్దవము జెంది మొత్తో సుభముగా నుంచును. దానిలోని క్రిమిసంహారశక్తి చర్మమును ఆరోగ్యవంతమగును. వీటితోడు ఘుమఘుమలాడు దాని సువాసన శరీరము నంటిపెట్టుకొనియుండి మీకొరకదగైన ఆకర్షణశక్తిని కలుగజేయును. సౌందర్యప్రదమగు యీసబ్బును కొంచెము వెల అధికముగా యిచ్చినచో దానివల్ల యెంతో ప్రయోజనము చేకూరును. యుద్ధాయుధ్ధములవేదనాపరు లందరును యీ సబ్బునే వాడుచుందురు.

నెం. 1 . నెం. 2
'పన్ని' . శాండల్
లిండ(నీం) . ఫ్యాయిస్
లర్కిష్ బాత్
షేవింగ్ జెల్
షేవింగ్ 'కాండ్'
నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైన దనియు, ఇంతే పులకొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej No. 2

గోద్రెజ్ బ్రాండ్ నెం. 2

టాయిలెట్ సబ్బులు

గోద్రెజ్ సోప్పు, లిమిటెడ్,
మదరాసు (16 4, బ్రాడ్వే,)
కోయంబత్తూరు (3, తాసిల్ స్ట్రీట్.)

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి దివి రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు. రు. 6–0–0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తక మంపెదము. పరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.



టి. వి. ఎస్. ప్రొడ్యూసర్ గాస్ ప్లాంటుమీద మీరు ఆధారపడి వుండవచ్చు

చాలామంది నిర్మాతలు టి. వి. ఎస్. డిజైనును అనేకవిషయాలలో కాపీ కొట్టారు. డిజైనులో, పనితనములో, ప్రాశస్త్యములో టి. వి. ఎస్. ప్రొడ్యూసర్ గాస్ ప్లాంటులు సాటిలేనివి అనడానికి అనేకమంది ఈకాపీ కొట్టడమే నిదర్శనం.

టి. వి. ఎస్. విలక్షణాలు

★ బ్రాండడ్డుగా చెయ్యబడిన భాగాలు
★ స్పెషల్ టి. వి. ఎస్. గాస్ మిక్సింగ్ వాల్వ్
★ పనిచెయ్యడంలో అతిలక్ష్యవ భద్రత
★ ఎక్స్ట్రా లార్జ్ హోపర్
★ స్పెషల్ క్వాలిటీగల దళసరియైన టైర్ బ్రిక్ లైనర్, డ్యూరల్ ఇనుప లేమను గల జారేటరు.

ఇండియా అంతటా సేల్స్ T·V·S అండ్ సర్వీస్ ఏజంట్లు

టి.వి.సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్
మధుర అండ్ మద్రాస్.

బెజవాడలో ఆహార పరిస్థితులు విషమించినవి

రేషనింగ్ వెంటనే అమలుపరచకపోతే కరువు ప్రమాదం ఏర్పడవచ్చు

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జూలై 22: బెజవాడ పట్టణంలో ఆహారసమస్య చాలా కష్టముగా నున్నది. బియ్యము దొరకడము చాలా యిబ్బందిగా వుంది. రేషనింగు పెడదామని ప్రభుత్వమువారు మూడు నెలలనుండి తంటాలు పడుతున్నారు. కాని పట్నానికి నెలకు కావలసిన బియ్యమును అనగా (2000 టన్నుల బియ్యం) నిల్వచేయలేకపోతున్నారు. మూడునెలలక్రిందట రేషనింగుసిబ్బందిలెక్కలను, రేషనుకార్డులను తయారు చేసికొని సిద్ధంగా వున్నారు.

"మేమంతా సిద్ధంచేసిపెట్టాము. ప్రభుత్వపు ధాన్యం కొనగోలు అధికారి ఒకనెలకు సరిపడ్డబియ్యం సిద్ధంచేసి మాకప్పజెప్పితే మేము రేషనింగు ప్రారంభించేందుకు మాకు ఒకవారము చాలు" అని రేషనింగు అధికారి చెప్పారు. రేషనింగుకు కావలసిన ధాన్యమును జిల్లాలోని గ్రామములనుండి సేకరించేందు కొక తహసీల్దారు నుద్యోగించారు. ఆయన పోయి దివితాలూకా గ్రామాలలో (బెజవాడకు కనీసము 30 మైళ్లదూరము) వడ్లను కమాండీరు చేసి రెస్పెన్సిబిల్ అయింది. యింతవరకు ఆ బియ్యము బెజవాడకు చేరలేదు. ఆ వడ్లు కొన్నాళ్లు కాలవలలో నీరు లేక పడవల ద్వారా తేలేకపోయినా మని ప్రభుత్వమువారు చెప్పారు. కాలువలకు బాగా నీరు వచ్చి పడవలు ధారాళంగా పోయేందుకు యేర్పాట్లు జరిగి ఒకనెల రోజులకుపైన అయింది. యింతవరకు ఆ వడ్లు బెజవాడ చేరలేదు.

బెజవాడ ప్రజల అవస్థలు

బెజవాడలో రేషనింగు పెట్టకపోవడమువల్ల బెజవాడలో నున్న ఒక లక్షా యిరువది వేల ప్రజలు నానా అవస్థలుపడుచున్నారు. బియ్యము చాటుగా బస్తా రు. 45/-లకు కొనగొనవలసి వస్తోంది. బెజవాడకు రోజుకు సుమారు 600 బస్తాల బియ్యము కావాలి. బెజవాడలోనున్న 15 మిల్లులు ఒకటి రెండు తప్ప తక్కిన మిల్లులు పనిచేయడములేదు మిల్లులలోనున్న బియ్యమునిదిలరకే అధికారులు సేకరించి సీలువేసివుంచారు. వడ్లు సరఫరాలేకపోవడమువల్ల మిల్లు యజమానులకు అధికలాభాలు వచ్చేందుకు వీలుగా వడ్లధరను ప్రభుత్వమువారు నిర్ణయించకపోవడంవల్ల మిల్లులను ఆపివేస్తున్నారు. రేషనింగువస్తున్నదన్న భయముతో దాచిపెట్టుకున్న బియ్యము అయిపోయినది. కో ఆపరేటివు స్టోర్సుకు కొద్దిగా ప్రభుత్వమువారందచేస్తున్నారు. అవి చాలా కొద్దిగా అందుతున్నాయి రోజుకు వందబస్తాలన్నా అందచేయలేకపోతున్నారు. పాటకజనము, సామాన్యకుటుంబాలు బియ్యముదొరక్క చాలా అవస్థకు పడుతున్నారు. 15 మిల్లులుండి, వేలకు వేల బస్తాల బియ్యము తయారుచేసే మిల్లులు సిద్ధరపోతున్నవి.

చాలమంది మిల్లుకూలీలు పనిలేకుండా అవస్థపడుటయే కాకుండా తినేందుకు బియ్యము లేకుండా పోయినవి.

కొన్ని కుటుంబాలు నూకలు కొని తింటున్నారు. ఆ నూకలుకూడా బస్తా 20 మొదలుకొని 25 రూపాయిలవరకు అమ్ముచున్నారట సరిపంట మధ్యనన్న బెజవాడపట్టణముస్థితి యిది. ఈ జిల్లాలోని పెట్ట తాలూకాల దుస్థితి చెప్పనక్కరలేదు. బియ్యము దొరక్క నానా అగచాట్లు పడుతున్నారు.

ఆధికార్లు వడ్లను సేకరించడము చుట్టుకుగానే చేస్తున్నారు. గ్రామాల్లో వున్న వడ్లన్నీ చాలామట్టుకు కమాండీయచేసి తీసికొని పోయినారు. గ్రామాలకు సరిపడే వడ్లు నిలువ లున్నవా అనేసంగతి సందేహాస్పదంగాలు వుంది.

కరువు అనివార్యం

ఆధికారులు ధాన్యమును సేకరించేటప్పుడు ఏకుటుంబానికి కావలసిన ధాన్యము మిగిల్చి తీసికొనిపోతున్నారో ఆ గ్రామ జనాభా యెంతకి? ఆవూరికి యెన్ని పుట్ల ధాన్యం కావాలి? ధాన్యం పండించకుండా, కూలిమీద ఆధారపడ్డ జనాభా ఎంత? అన్న ఆలోచనలేకుండా గ్రామాలనుండి వడ్లను తీసికొనిపోతున్నారు. రైతులు, మిలుసుజమానులు యిదివరకే కృష్ణా జిల్లాలో మిరపభాగ్యమును సేకరించి జిల్లానుండి యెగుమతి చేసిరట. ఇప్పుడున్న ధాన్యము జిల్లాలోని ప్రజలకే బొటాబొటిగా సరిపోవునని తలుస్తున్నారు అయితే ప్రభుత్వమువారు యెగుమతులు ఆపకుండా బియ్యమును యితర జిల్లాలకు పంపుతున్నారు. వచ్చే జనవరి నెలవరకు యితర ప్రాంతములకును నెలకు సుమారు 24000 టన్నుల ప్రకారం యెగుమతి చేయబడేటట్టు 'కోటా' పద్ధతి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఈ యెగుమతులు ఆగస్టు నెలారంభమునుండియైననూ ఆపివేయనియెడల కృష్ణాజిల్లాలోనే కరువు రాకతప్పదు. కృష్ణాజిల్లాలో సుమారు 75 రైసుమిల్లు లున్నవి వాటిలో కొన్ని మిల్లులు సెప్టెంబరునెల నుండి తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలనుండి వడ్లను దిగుమతిచేసికొని బియ్యముగా చేసి యెగుమతి చేస్తూంటారాలి. ప్రభుత్వమువారి ఉత్తరువు ప్రకారము ఒక జిల్లానుండి యింకో జిల్లాకు యెగుమతులు దిగుమతులు నిషేధింపబడినవి. ఉభయ గోదావరి జిల్లాలలోను క్రిష్ణా జిలాకంటే చాలకెట్లు వడ్లధరలు యెక్కువ గోదావరిజిల్లాలో రెండుపంటలు పండును. ఆ జిల్లాలలో క్రిష్ణలో వున్నన్ని బియ్యపు మిల్లులు లేవట. ఈ కారణాలవల్ల చాల భాగము పంట బెజవాడకు యెగుమతి చేయబడు చుండెడిది. ఈ పరిస్థితులన్నీ గమనించిన ప్రభుత్వము వారు దూరాలోచన చేసి తగు ఏర్పాటు చేయనియెడల ఈ జిల్లాలో కరువు రాకతప్పదని తలుస్తున్నారు.

కృష్ణాలో పంట

క్రిష్ణాజిల్లాలో క్రిందటి సంవత్సరము సుమారు 6 లక్షల 18 వేల యకరములు వరి సాగు చేయబడింది. యకరమునకు 10 బస్తాలవడ్లు సగటున పంట అంచనాప్రకారం సుమారు 62 లక్షల బస్తాలవడ్లు పండినవి. కృష్ణాజిల్లా జనాభా 14 లక్షలు. ఒక్కొక్కరికి సంవత్సరమునకు సగటున 3 బస్తాల వడ్లు కావాల్సివుంటుందని అంచనా వేయబడింది. అంటే కృష్ణాజిల్లా జనాభాకు సంవత్సరమునకు చిన్న పెద్దా జొన్నలు తెదితర ధాన్యములు తినేవారిని లెక్కవేసిచూచిన సుమారు 40 లక్షల బస్తాల ధాన్యము కావాలి. జిల్లాకు సరిపోగా మిగిలే ధాన్యము, 22 లక్షల బస్తాలు. అంటే సుమారు 17 లక్షలబస్తాల బియ్యము అనగా 1 లక్ష 25 వేల టన్నులు. ప్రతి నెలా ఈ సంవత్సరం జనవరినుండి కృష్ణాజిల్లా నుండి సుమారు 25 వేల టన్నుల బియ్యము యితర ప్రాంతములకు గాని మిలటరీకిగాని ప్రభుత్వపు కొనుగోలు అధికారిద్వారా యెగుమతిచేస్తారు. ఈ నెలఖరువరకు మొత్తం 1 లక్ష 75 వేల టన్నుల బియ్యము యెగుమతి అవుతవి. క్రిష్ణాజిల్లాలోని మిరపలుగాని చేకాకుండా ఆపలులోనే కొంతభాగము యెగుమతిఅయినట్లు తెలియుచున్నది.

బెజవాడపట్టణములో రేషనింగు పెట్టమని రెండు నెలల క్రితమే ఉత్తరువు లివ్వబడినవి రేషనింగు పెట్టుటకు అన్ని సన్నాహాలు చేయబడినవి.

కాని బియ్యము నిలువలేకపోవడమువల్ల రేషనింగు ఆపబడింది. మద్రాసురాజధానిలో వున్న మునిసిపాలిటీలన్నిటిలోను రేషనింగు పెట్టారుకాని బెజవాడలో-అందులో బాగా బియ్యము పండించే మిరపజిల్లాలో కెల్లా-పట్టణములో రేషనింగు పెట్టలేకపోయారంటే ఆశ్చర్యకరమైన విషయము ప్రజలు చాలాఅవస్థలు పడుచున్నారు. ప్రభుత్వమువారు వెంటనే బెజవాడలో రేషనింగు పెట్టకపోయినయెడల పరిస్థితులు విషమించక తప్పవు. ఒక నెలకు కావలసిన 40 వేల బస్తాల వడ్లకే యింతయిబ్బంది పడుతున్న అధికారులు మరల పంటవచ్చేవరకు ఈ 5 నెలలు యెలా వడ్ల సరఫరాను యేర్పాటు చేయగలరనేది విచారింపవలసిన విషయము.

లోటుబర్తికి ఏర్పాటు

ప్రభుత్వమువారు పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలనుండి వడ్లను తెప్పించి క్రిష్ణాజిల్లాలోటును భర్తీచేసిన బాగుంటుంది ఈ జిల్లాలో కరువు లేకుండా పోవాలనిన అగ్రహారండి యెగుమతులన్నీ ఆపివేయవలెను. ఈనెలాఖరులోగా బెజవాడ పట్టణంలో రేషనింగు పెట్టాలి. ఆహార సంబంధమైన విషయము కొబట్టి మద్రాసుగాన్న అధికారులను వెంటనే తొలగించి చురుకైన ప్రజానుకూలులైన అధికారుల నద్యోగించి పరిస్థితులు విషమించకముందే జిల్లా ఆహారసమస్య చక్కదెయ్యాలి. మిల్లుయజమానులు వడ్లు రావడములేదని మిల్లులు కట్టివేసి ఫ్యాక్టరీ చుట్టుకొని కూర్చున్నయెడల ప్రభుత్వమువారు ఆ మిల్లులను తామే తీసుకొని ఆడించే యేర్పాట్లు చేయవలెను.

రు. 500 బహుమానం

శ్రీ పండిట్ రావుగారి విజ్ఞప్తి

ఆంధ్రేతర ప్రాంతములలో రాష్ట్రీయ భావమును హిందీ ద్వారా ఆంధ్రుల ప్రతిభ ప్రకాశింపచేయుటయు, ఆంధ్ర నాటక కళాభివృద్ధిని వ్యక్తపర్చుటయు అను నీ రెండాదర్శములకొరకు మా ప్రతిభా ఎమెచ్యూర్స్ వారు కృషిచేయుచున్న విషయము యెల్లరకు విదితమే.

ఇందుకొరకు ఆంధ్రుల ప్రతిభను సర్వశ్రేష్ఠముగ చాటగల విజయనగర సామ్రాజ్య చరిత్రయం దత్యుత్తమ ఘట్టమైన శ్రీ కృష్ణదేవరాయలు, తిమ్మరుసుల చరిత్రను గురించి నాటకము నొకదానిని హిందీలో వ్రాసి యివ్వగలవారికి నేను మా ప్రతిభా ఎమెచ్యూర్స్ తరఫున, రు 500/-బహూకరింపవలసియున్నాను.

నాటకమునందు శ్రీ రాయలు, తిమ్మరుసు, యిర్వురకు ప్రాధాన్య ముండవలెను. నాటకము రాయల చరిత్ర యందలి ప్రధానాంశములగు వారి దిగ్విజయములు, పాండిత్య గోష్ఠి, రాయలు తిమ్మరుసుల రాజ్యపాలనాచతురత, పెంచి పెద్దవానిని జేసిన తిమ్మరుసును రాయలు చివరకు పరాభవించుట మున్నగునవి ప్రదర్శించుచూ, బహుముఖములుగా ఆ నాడు ప్రజ్వరిల్లిన ఆంధ్రప్రతిభను ప్రతిబింబింపజేయవలెను.

ఆంగీకరింపబడిన నాటకమునకు బహుమాన మీయబడును. ఆ నాటకమునందన్ని హక్కులను, ప్రతిభ ఎమెచ్యూర్స్ (ఎటూరు) వారికి చెందును.

తెలుగుకీర్తనల పోటీపరీక్ష

ఈ సంవత్సరం సెప్టెంబరు 30, అక్టోబరు మొదటివారములలో ఆంధ్ర మహాసభ యాజమాన్యమున కర్నాటక సంగీతోద్ధారకులగు త్యాగరాయాది మహామహులు రచించిన తెలుగుకీర్తనలు పదముల పాట పోటీపరీక్ష జరుగును. పోటీలో స్త్రీలును, పురుషులును పాల్గొనవచ్చును. సంప్రదాయము విడువక అర్థరహితముగాని కీర్తిని భావయుక్తముగా పాడ నేర్చుగల గాత్ర పాటకులే పోటీకి రాదగును. పరీక్షకాలము ప్రతివారికి 30 నిమిషములు. గెలుపొందినవారిలో మొదటిముగ్గురు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందుదురు. వీటి విలువ సుమారు 50, రు 30, రు 20 ఉండును. ప్రయాణాది వ్యయములు దరఖాస్తుదారులే పెట్టుకొనవలెను. ఆ సమయమున శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు రక్షితవహింతురు. కాలము, స్థలము, ఇతర వివరములు తరువాత తెలుపడమగును. ఈ పోటీలో కీర్తనలు పదములలోని తెలుగందనము చక్కగా ప్రదర్శించుట ప్రధానము. దీనిని గ్రహించి దరఖాస్తుదారులు సిద్ధపడి రాగలందుటకు నేడీ విషయము ప్రకటించడమయినది.

గా॥ హరిసర్వోత్తమరావు,
నెం 2 రు, రెండవవీధి, ఉత్తరగోపాలపురం, మద్రాసు 20-7-44.

ఇది ఒక్క-రాత్రిలో జరగవచ్చు

బంగారం, కెండి, వగలు, ఇళ్లు వాకిళ్లు, తయారయిన సామానులు, వీటి ధరలు ఈ మధ్య విపరీతంగా పెరిగినవి. కాని, యిప్పుడు లగ్గదల ప్రారంభం అయింది. విజయంమీద విశ్వాసంకలిగిన కొద్దీ బజారులో ధరలు పడిపోతవనీ, యుద్ధంతర్వాత తిరిగి మామూలుగా వుంటవనీ వివేకంవున్న ప్రతివారికీ తెలుసు. నిల్వచేసిన ధనాన్ని ఇటువంటి వాటిమీద పెట్టితే నాశనమయి పోతుంది. మీరు ఈ సాహసం చెయ్యబోతున్నారా?

మీరు ఎప్పుడయితే డబ్బు నిల్వచెయ్యడానికి నియమం పెట్టుకొన్నారో అది పోగొట్టుకోడానికి సాహసించేటంత వివేకహీనులుగా ప్రవర్తించవద్దు. వివేకవంతులు తాము నిల్వచేసిన ధనాన్ని, యుద్ధకాలపు పెట్టుబడులన్నిటిలో భద్రము, లాభదాయకము అయిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టుతున్నారు. నేడు రూ 10 లకు కొన్న నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్టు విలవ పన్నెండేళ్ల తర్వాత పూచీగా రూ 15 లు అవుతుంది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు. ప్రతి పెట్టుబడిదారున్నూ రూ 5,000/-లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును.

మీరు నిల్వచేసిన ధనాన్ని

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టండి

మీ ధనం భద్రంగా వున్నదని గ్రహించండి.
నేడే ప్రారంభించండి.

రిజిస్ట్రేషన్-తెలివిగల ముందుజాగ్రత

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో యు. పి. పోస్టుమాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. సివిలో, డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీస్ క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ ఊరి పోస్టాఫీసులో తెలుసుకోండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంకు వున్ని ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 417



బ్రాండ్ నాన్-ఫెరస్ లోహములు & మిశ్రలోహములు

అంటిఫ్రిక్షన్ బేరింగ్ మెటల్:—మేము శ్రేష్ఠమైన బేరింగ్ మెటల్సు తయారుచేయుదుము. పరిశ్రమలకు వుపయోగించు అయిదు రకములు కలవు.
బ్రేజింగ్, సోల్డరింగ్:—గ్యారంటి కంటెంట్సుతో మేము అన్నిరకముల సోల్డర్లు తయారుచేయుదుము.
ఫాస్ఫర్ బ్రాంజి:—మా బ్రాండులు గట్టివి. బిరుసు మిశ్రలోహములు. మలినములు యేమాత్రము లేవు. శ్రేష్ఠమైన పాతలకు మంచి ఫలితముల నొసంగును. ఇన్‌గాట్లుగానూ, కమ్మీలుగానూ, రేకులుగానూ, తీగలుగానూ, దొరకును.
టైప్ మెటల్:—లినో, మోనో, స్టీరియో, హార్డు టైపు మెటల్సు దొరకును. ప్రత్యేకపనులకు కావలసిన టైపు మెటల్సుగూడ ఆర్డరుకు తయారుచేయగలము.
గన్ మెటల్:—మా బ్రాండ్ బాగా పరీక్షచేయబడినది. బలమునకు ఫౌండింగ్ సుగుణములకు పేరొందినది. అన్నిరకాలయిన ప్రకారము గాని, ప్రత్యేక స్పెసిఫికేషనుల ప్రకారము గాని చేసి యివ్వబడును.
రాగి:—ప్రత్యేకముగా రిఫైను కాబడిన యింగాట్లు, కమ్మీలు, బారులు, తీగలు, అన్ని గ్రేడుల ట్యూబింగులలోను గ్యారంటీ కంటెంట్లతో పరిశుద్ధమైనది సప్లయి చేయగలము.
యిత్తడి:—మంచి బలమునకు మా నూతన రకములు ప్రశస్తమైనవి. అన్ని రకముల యిత్తడి స్పెసిఫికేషనుల ప్రకారము యింగాట్లుగానూ, కమ్మీలుగానూ, బారులుగానూ, రేకులుగానూ, తీగలుగానూ, ట్యూబింగులుగానూ దొరకును.

పైనతెలిపిన యే మిశ్రలోహము యొక్కయు వివరములు గల పత్రములు కోరినవారికి పంపబడును. వివరములకు దొంబాయి ఆఫీసు. దేవికారాణ నంజీ బిల్డింగు, ఎల్‌ఫిన్‌స్టన్ సర్కిల్, ఫోర్టు, బొంబాయి. మా టెక్నికల్ ఉద్యోగులు మీ అవసరపు భోగట్టా నయినను కలిసి పూర్వముగా తెలిపెదరు.

KAMANI METAL REFINERY & METAL INDUSTRIES LTD.
(INCORPORATED IN JAIPUR STATE)
BOMBAY · CALCUTTA · LAHORE · ALIGARH · JAIPUR · BENARES · MADRAS · SURAT · NEW DELHI.
DEVKARAN NANJEE BLDG., ELPHINSTONE CIRCLE, FORT, BOMBAY.

లావణ్యమైన ముఖవర్చస్సుకు
కేరళా చందన సబ్బు
SANDALWOOD SOAP
వాడండి.
జగద్విదితమైన దక్షిణదేశ సుగంధద్రవ్యాలు - చందనతైలము యిందులో కలిసినవి
మన్యు ఫాక్చరర్లు
కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.
K. S I 2 (ప్రభుత్వ సంస్థ)

కేశ సౌందర్యము

దమయంతీదేవి కాలంలో లాగ ఈనాడు మీ కేశ పోషణ నిమిత్తమై పరిచారికాగణం అవసరం లేదు. నిత్యమూ కోకోనట్ హెయిర్ ఆయిల్ వాడుతూ, వారాని కొకసారి షాంపూతో తలంటు కొనిన యెడల మీ కేశ సౌందర్యము యొక్క మర్మము విశదం కాగలదు.



టాంకో కోకోనట్ హెయిర్ ఆయిల్ & షాంపూ

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

TH 4257

యువతి యువకుని పొడిచిచంపుట

శ్రీకాకుళం, జూలై 21 20 వ తేదీ సా: శ్రీకాకుళం సిటీలోని బలగలో వ్యవసాయదారుడైన రెడ్డి రామస్వామి యను 25-30 సంవత్సరముల వెలమ యువకుని ఒక శగిడి యువతి బహిర్దంగముగా బాణతీసుకొని పోయి పట్టపగలు ప్రక్కలోట్టిగా పొడిచెను ఆయువతి తనంతట తాను పోలీసు వారికి యీ వృత్తాంతము చెప్పి స్వాధీనపడెను.

' న కాలం తరువాయి

సహాయముకూడ సంతోషమొసగినది ప్రాజెక్టుల నిర్మాణ విషయమై యీ తేవఅసు గవర్నమెంటువా రంగీకరించినవి కార్యరూపమునకు తేవలయుననియే గవర్నమెంటు వారి యుద్దేశము నేను కడచినవారి యీ ప్రాంతమునకు వచ్చినపుడు కలవుచే జనులు పడుచున్న శ్రమను జూచితిని వారి దుస్థితి జాలి గొల్పినది. తన్నివారణకై ప్రభుత్వము శ్రద్ధ వహించుకొన్న యంశము మీ రెరింగినదే ఈతూరి దైవానుగ్రహముచే పరిస్థితులు బాగుపడుచున్నవి ఆహార పదార్థము లిచట లోటుగానున్నా పొడిన యితర ప్రాంతములనుండి ఇండియాగవర్నమెంటు సాయముతో లెప్పించి యిచ్చుట కేర్పాటు చేసెదము మ్యూనిసిపాలిటీలు పట్టణములలోనే కాక యితర స్థలములందు కూడ ధాన్యమును కలవారికి లేని వారికి క్రమముగా పంచిపెట్టు నేర్పాటు చేయబడును, అని చెప్పిరి. యుద్ధ విషయముల విశేషములను చెప్పిరి.

ఈ సందర్భమున బిగద ప్రధానమును గవర్నరుగారు రోన్పిరి.

అనంతరము శ్రీ డి. ఏ. విశ్వనాథరావు గారు పురజనుల పక్షమున గవర్నరు దంపతులకు తృప్తజ్ఞతాభివందనము లర్పించిరి. తమ స్పెషల్ ట్రెయిలులో గవర్నరు గారు అనంతపురము వెళ్లిరి.

పశ్చిమ గోదావరి జిల్లా చేనేత పారిశ్రామికులు

ద్వితీయ మహాసభ

ప్రగడ కోటయ్యగారి ప్రారంభోపన్యాసం

నరసాపురం, జూలై 24: నేడిచట సమాకేశమైన పశ్చిమగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక మహాసభను ప్రారంభించుచూ శ్రీ ప్రగడ కోటయ్యగారిట్లు ప్రసంగించిరి.

వ్యవసాయము తరువాత హెచ్చు ప్రజలకు జీవనాధారముగా వున్న, ఈ చేనేత పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చెస్తూ, మొదటినుండి మిల్లుపరిశ్రమకే దోహదమిస్తూ వచ్చింది మన ప్రభుత్వము. 1922 వ సంవత్సరములో చేనేత పారిశ్రామికులు వాడుచుండిన విదేశి మరమగ్గాలపై దిగుమతిసుంకములను విధించిరి. 1927 వ సంవత్సరములో ఆ సుంకములను పెంచి ఒకటికి రు. 0-1-6 వరకూ పెంచిరి. 1931 వ సంవత్సరములో ఈ సుంకములు 1 7/8 అణాలవరకు పెంచబడెను. అందువలన నూలుధరలు అత్యధికముగా పెరిగి చేనేతపారిశ్రామికులు యిబ్బందులు పడుచున్న సమయములో అనగా 1923 వ సంవత్సరములో, 1898 వ సంవత్సరమునుండి అప్పటివరకు చేరికు మిల్లుబట్టలపై విధింపబడుచున్న సుంకమును వసూలుపర్చుట నిలిపివెచిరి. నోరులేని చేనేతపారిశ్రామికులు లెక్కకు 2 కోట్లకు మించియుండి కూడా, ప్రభుత్వమువా రవలంబించుచూ వచ్చిన విధానమువలన వారి పరిశ్రమకు కల్గినవట్టుమును సరిదిద్దలేని స్థితియందుండిరి. చేనేత పారిశ్రామికులు హెచ్చుధర లిచ్చి నూలుకొని, సాంతనూలుతో మరల పై బట్టలు తయారు చేస్తున్న మిల్లులతో పోటీచేయడం సాధ్యమైన పనియా? 1932; 1936 వ సంవత్సరములో వ్యవసాయ సంఘటనాశాఖ బోర్డులు "చేనేతపరిశ్రమను పోటీచేయుటకు అవసరమైన రక్షణలు మిల్లుపరిశ్రమకు కల్పించబడినవి"వని వారి నివేదికలలో పేర్కొనిరి.

చేనేత సహకారోద్యమము

విదేశినూళ్లపై సుంకములు విధింపబడిన నాటనుండి భారతదేశములో అచ్చటచ్చట చేనేతపరిశ్రమరక్షణకై బయలుదేరిన ఆందోళనను గుర్తించి, కేంద్రప్రభుత్వమువారు 1934 వ సంవత్సరమునుండి చేనేతపరిశ్రమ రక్షణకంటూ సాలుకు 5 లక్షల రూపాయల గ్రాంటునయిస్తున్నారు. ఈగ్రాంటు అన్నిరాష్ట్రాలకు పంచబడుచున్నది. మన రాష్ట్రానికికూడ సాలుకు సగటున 65 వేల రూపాయలు యివ్వబడుచున్నవి. ఈ గ్రాంటుసహాయముతో చేనేతపారిశ్రామికుల ఆర్థికస్థితి సహకారసిద్ధాంతము ననుసరించి అభివృద్ధిపరచవలెనని 1935 వ సంవత్సరములో మద్రాసులో మద్రాసు రాష్ట్రీయ చేనేతపారిశ్రామికుల సహకారసంఘమును స్థాపించిరి. ఈ రాష్ట్రసంఘమున కనుబంధముగా రాష్ట్రములో అచ్చటచ్చట చేనేతకేంద్రములలో గ్రామ చేనేతసహకార క్రయవిక్రయ సంఘములను స్థాపించిరి. ఇప్పటికి యీ రాష్ట్రములో షుమారు 225 చేనేతసహకార సంఘములున్నవి. ఈ సంఘములలో షుమారు 15 వేల మగ్గాలవారు మాత్రము పనిచేయుచున్నారు. ఈ సంఘాలకు ప్రత్యేకమైనట్టి పదుపాయము లేదియు కల్పింపబడలేదు. 3 లక్షల మగ్గాలున్న యీరాష్ట్రములో చేనేత సహకారోద్యమము గత 8 సంవత్సరములనుండి సాగుచుండినా పారిశ్రామికులలో విరివిగా వ్యాప్తికాలేదంటే యీ ఉద్యమము నిజానికి చేనేత పారిశ్రామికుల కెట్టి పదుపాయాలను ప్రత్యేకముగా చేకూర్చలేదని ఋజువగుచున్నది.

నూలు సరఫరా విధానము

నేటి నూలు సరఫరావిధానము బొత్తిగా సంతృప్తికరముగా లేదు.

టోకువ్యాపారులు వారి వెనుకటి వ్యాపారము ననుసరించి, మిల్లులనుండి ఎక్సుమిల్లు రేటులమీద నూలు ఖరీదుచేసి చిల్లరవ్యాపారులకు అమ్ముచుండవలెను. ఈ విధానమువలన కొన్ని కేంద్రాలలో చాల చిక్కులు సంభవించుచున్నవి. ఒక్క చీరాలకేంద్రములో వున్న వ్యాపారులందరును టోకు వ్యాపారులుగానే పరిగణించబడరు. అచ్చటవున్న వ్యాపారులందరూ టోకువ్యాపారులుగా పరిగణించబడినప్పుడు, అచ్చట పారిశ్రామికులకు నూలు సరఫరాచేయు చిల్లరవర్తకు లేరి? ఒకవేళ ఒకరిద్దరు చిల్లర వ్యాపారు లుండినా, యీ పదివేల మగ్గాలవారికి కావలసిన నూలును చిల్లరగా అమ్మగల శక్తి సామర్థ్యము లుండునా? ఆ కేంద్రములో వందలకొలది వ్యాపారులను పెట్టుకొని, కావలసిన నూలును వుంచుకొని, అచ్చటి పారిశ్రామికులు చిల్లర వ్యాపారులను పెదుక్కొంటూ వెళ్లవలసి వచ్చును. కావున యిలాంటి పెద్దపెద్ద కేంద్రాలలో, వున్నవారిలో సగముమందిని టోకు వర్తకులుగాను, తతిమ్మవారిని చిల్లర వర్తకులుగాను యేర్పాటు చేయవలెను.

నూలువ్యాపారములో దొంగ మార్కెట్టు ఎచ్చట ప్రారంభమవుచున్నదో జాగ్రత్తగా పరిశీలించి దానిని అంతమొందించుటకు తగిన చర్యలను తీసుకొనవలెను. ఇచ్చట నూలువర్తక కేంద్రాలలోని వినికిడిబట్టిచూస్తే దొంగమార్కెట్టు ప్రారంభము మిల్లులవద్ద జరుగుచున్నది. ఈటోకు వర్తకులు ఎక్సుమిల్లు రేట్లమీద బేలుకు రెండు మూడు వందల రూపాయలకు పైబడిన మొత్తములను మిల్లులకు చెల్లించుకొనుచున్నట్లు తెలియుచున్నది. వర్తకులు వారికి ఆ వ్యాపారములో ప్రత్యేకింపబడిన లాభములను మిల్లులవారికి ముట్టజెప్పుకొనుచున్నందున యిచ్చట బాహాటముగా దొంగవ్యాపారమును జరుపుచున్నారు. మిల్లులకు వర్తకులకు సంబంధము వున్నంతవర్యంతము యీ దొంగమార్కెట్టు యిలానే సాగుచుండును. నూలు వ్యాపారులందరిని చిల్లర వర్తకులుగా యేర్పాటుచేసి, మిల్లులనుండి ఎక్సుమిల్లు రేట్లప్రకారము నూలును కొనకలిగిన సంస్థలను యేర్పాటు చేయవలెను. ఈ సంస్థలుమాత్రమే టోకు వ్యాపారము చేయవలెను. ప్రతి జిల్లాకు, యీలాటి సంస్థ ఒకటి యేర్పాటు చేయబడవలెను. ఈ సంస్థ సహకార సూత్రాల ననుసరించి నిర్మింపబడవలెను. ఇందు పలవాదారులగ, జిల్లా సహకార సంఘముల డిప్యూటి రిజిస్ట్రారుగారు, జిల్లా టెక్‌స్టయిల్ కంట్రోలు ఆఫీసరుగారు వుండవలెను. ఈ సంస్థయొక్క పెత్తనము చేనేత పారిశ్రామికులవదలవలెను. ప్రతి జిల్లాసహకారి నూలును సంబర్గవారిగా, కోటాలు నిర్ణయింపబడవలెను. జిల్లా అంతటికి ప్రత్యేకించిన యీ కోటాలను, యీ జిల్లా సంఘాలు మిల్లులనుండి ఖరీదుచేసి, ఆయా కేంద్రాలలో వున్న వర్తకులందరికి, వారి వారి వ్యాపారముల ననుసరించి పంచిపెట్టబడవలెను.

అఖిలభారత చేనేత పరిశ్రమబోర్డు

1941 సం॥ లో కేంద్రప్రభుత్వము వారిచే నియమించబడిన ఫ్యాక్టస్‌ఫెండింగు కమిటీవారు వారి నివేదికను గత 2 సం॥ క్రిందటనే ప్రభుత్వమువారికి సమర్పించి యుండికి ఆకమిటీవారి శిఫార్సులను కేంద్రప్రభుత్వంవారు ప్రజాభిప్రాయములకొరకు యింతవరకునుపెల్లడించియుండలేదు ఈ విషయములో కేంద్రప్రభుత్వమువారవల విస్తున్న విధానము కడుశోచనీయంగా వుండి. ఫ్యాక్టస్‌ఫెండింగు కమిటీవారి శిఫార్సుల నాధారముగా అఖిలభారత చేనేత పరిశ్రమబోర్డును స్థాపించుటకు సంకల్పించి, ఆ బోర్డు నిర్మాణమునగూర్చి, విధులనుగూర్చి కొన్ని చిత్తుసూచనలు మన రాష్ట్రసంఘ కార్యదర్శి వారు ప్రభుత్వమువారి చిత్తుసూచనలను జాగ్రత్తగా పరిశీలించినమీదట ఆ బోర్డు నిర్మాణము యెలావుండాలో, విధులు - అధికారములు యేవి వుండాలో ప్రభుత్వమువారికి సూచించియున్నారు. ప్రభుత్వమువారు మనరాష్ట్ర సంఘమువారి సూచనలను అంగీకరించాలని కోరుచున్నాను.

యుద్ధానంతరము చేనేత పరిశ్రమ

నేడు చేనేత పారిశ్రామికులు అన్ని విధముల అన్ని వర్గాల వారికంటె చాల వెనకబడియున్నారు. భారతదేశములోనేకాదు; ప్రపంచమందలి అన్ని దేశములలో నన్న అన్నివర్గాలవారి జీవిత ప్రమాణమును వృద్ధిచేయుటకై యిప్పటి కప్పుడే ప్రణాళికలు సిద్ధముచేయబడుచున్నవి. కాని భారతదేశములో అత్యధిక జనసంఖ్యను పోషించుచున్న చేనేత పరిశ్రమను అభివృద్ధిచేయుటకై యెట్టి సూచనలన, యెట్టి ప్రణాళికలను సిద్ధపరచుటలేదు. కావున చేనేత పారిశ్రామికుల జీవితప్రమాణములను వృద్ధిచేసి, వారికి అన్నివిధములను సౌకర్యములు కలుగచేయుటకై ప్రభుత్వమువారు వెంటనే పూనుకొనుట అత్యావశ్యకమని పేరుగ చెప్పనక్కరలేదు.

చేనేతపారిశ్రామికుల జీవితప్రమాణములను వృద్ధిచేయాలంటే చేనేతపరిశ్రమను పునరుద్ధరించాలి. ఈ నాడు రంగులకు, రసాయనములకు యితర దేశములమీద ఆధారపడియున్నందున మనము అనుభవిస్తున్న నష్టమునులను గూర్చి ప్రత్యేకముగ చెప్ప నవసరములేదు చేనేతపరిశ్రమను వృద్ధిచేసినట్లయిన యిప్పటున్న రెండుకోట్ల పారిశ్రామికులకు మాత్రమే గాక, యుద్ధానంతరమున యేర్పడబోవు తీవ్రమగు నిరుద్యోగసమస్యను తొలగించుటకుయెంతయో సహాయభూతముకాగలదు.

చైనాలో సైనికశిక్షణ

మరణపాశిని ఉపయోగించడం గురించి అమెరికన్ సైనికవాలంటీరు చైనాసైనికులకు శిక్షణ ఇస్తూ వున్నారు. చైనానుంచి ఇండియారు ఇంతవరకూ రేడియోచిత్రాలు రాలేదు ఇదే మొదటిచిత్రం.

(1) ఫ్యాక్టస్‌ఫెండింగు కమిటీవారి ఒక సూచనను అనుసరించి కేంద్రప్రభుత్వమువారు అఖిలభారత చేనేతపరిశ్రమ బోర్డును స్థాపించుటకు సంకల్పించియున్నారు. ఆ బోర్డు పూర్తిగ చేనేత పారిశ్రామికుల ప్రాతినిధ్యము కలిగి చేనేతపరిశ్రమ ప్రతినిధియే ఆబోర్డుకు అధ్యక్షుడుగ నుండవలెను. ఎంతకాలము నుండియో చేనేత పారిశ్రామికులు కోరుచున్నటుల యుద్ధానంతరమున భారతదేశ వినియోగమునకు కావలసిన బట్టలో చేతి మగ్గములమీద తయారగుచున్న బట్టను పూర్తిగ వినియోగించి కావలసిన తతిమ్మా బట్టను మాత్రము మిల్లులనుండి యీ దేశములో విడుదల చేయవలెను. మిగతా మిల్లు బట్టలను యితర దేశములందు విడుదలచేసికొనుటకు అవకాశమును కల్పించవలెను. ఈ కోటాపద్ధతిని నిర్ణయించుటకు అఖిలభారత చేనేత పరిశ్రమబోర్డుకు అధికారము యివ్వవలెను.

(2) చేనేత పారిశ్రామికులు తమకు పోటీ పరిశ్రమయగు మిల్లులనుండియే నూలును కొనుగోలుచేసుకొనుచున్నందున నేడు చేనేత పారిశ్రామికులు అంతభిన్నమవుతున్న యిబ్బందులు ప్రభుత్వమువారికి తెలియనివికావు. కనుక యుద్ధానంతరము చేనేత పారిశ్రామికులకు కావలసిన నూలును గిట్టుబాటు ధరలకు సరఫరా యగునటుల సహకారపద్ధతిపై ప్రతిజిల్లాకు ఒక నూలు మిల్లును స్థాపించవలెను.

(3) ప్రస్తుతం కేంద్రప్రభుత్వమువారు యిస్తున్న గ్రాంటు అతి స్వల్పముగా వున్నది. ఈ గ్రాంటును సాలుకు రాష్ట్రమునకు ఒక కోటిరూపాయలకు పెంచి, ప్రతి చేనేత కేంద్రములోను చేనేత సహకార సంఘమును ఏర్పాటుచేసి మధ్యవర్తుల చేతులనుండి చేనేత పారిశ్రామికులను తప్పించవలెను.

(4) చేనేత పారిశ్రామికులు విద్యలో చాల వెనకబడియున్నందున 50 మగ్గములు వున్న ప్రతికేంద్రములోను విద్యాసౌకర్యముల నిమిత్తము ఒక ఉచిత పారిశ్రామిక విద్యాలయమును స్థాపించవలెను. ఈ విద్యాలయమునందు ప్రాథమికవిద్యను నేర్పుటయేగాక పారిశ్రామిక విజ్ఞానమునుగూడ నేర్పవలెను.

(5) నూతన పరికరములద్వారా చేనేత పరిశ్రమాభివృద్ధికి మనుష్యశక్తికి మించకుండగ నూతన మగ్గములను అన్వేషించుటకుగాను నొక కేంద్రపరిశోధనాలయమును యేర్పాటుచేయవలెను.

యుద్ధానంతరమున చేనేతపరిశ్రమ పునర్నిర్మాణము కొరకు మదరాసు ప్రభుత్వమువారు చేనేతపారిశ్రామికులు చేసిన ఆందోళనా ఫలితముగా నొక కమిటీనియేర్పాటుచేసిరి. కాని ఆ కమిటీలో చేనేతపారిశ్రామికులకు నిజమైన ప్రాతినిధ్యమును ఒసంగలేదు. వున్న ప్రజాప్రతినిధులుగా చెప్పబడు యిద్దరును ప్రభుత్వపు కనుసన్నలలో మెలగువారేకాని, పారిశ్రామికాభ్యుదయమునకు తోడ్పడు వారుగా కనుపించరు. ఈ రాష్ట్రములో 15 లక్షల చేనేతపారిశ్రామికుల క్షేమమునకై నిరంతరము కృషిచేస్తున్న చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘమును ప్రభుత్వమువారు యీ సందర్భములో పాటించకుండుటకడుగర్హణీయము. ప్రభుత్వమువారు వెంటనే పునరాలోచన గావించి, కమిటీని నిజమగు చేనేత ప్రతినిధులతో పునర్నిర్మాణము గావింపవలెను.

ధర్మవరంలో మద్రాస్ గవర్నరు

ధర్మవరం, జూలై 23: సతీమణి యుక్తులై మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు ఈ 22 రాత్రి ప్రత్యేకమైన ట్రెయిలులో సపరివారముగ ఇక్కడికివచ్చేశారు. రైల్వేస్టేషనులో వీరు సపరివారముగ తమ ట్రెయిలులో విడిసియున్నారు.

నేటియుదయము 8-22 నిమిషములకు సగ లేడీహోప్ గారు స్థానిక ఆస్పత్రికి వచ్చిరి. అనంతపురము జిల్లాకలెక్టరు శ్రీ రామచంద్రనుగారు, డి. బో. ప్రెసిడెంటు సాహిత్యరత్న పైడి లక్ష్మయ్యగారును వెంటవచ్చిరి. డాక్టరు పట్టాభిరామయ్యగారు స్వాగతమిచ్చిన తరువాత కలెక్టరు ఆస్పత్రిని పరిశీలములను జూచించిరి. ప్రసూతి చికిత్సకై శ్రీమతి అంబటి అన్నపూర్ణమ్మగారిచే త్రోత్తర నిర్మింపబడుచున్న భవనమునకు శ్రీమతి అన్నపూర్ణమ్మగారు లేడీహోప్ గారికి పూలదండ వైచిరి. గవర్నరు సతీమణి యాభవనభాగములజూచి చాల సంతోషపడి ప్రశంసించిరి.

9 గంటలపుడు గవర్నరు సతీమణితో గూడ తాలూకాఫీసులో నేర్పరుపబడిన సభాభవన మునకు విచ్చేయుచుండగా మైదాను వెలుపలి ప్రదేశమున యూనియన్ పంచాయతి బోర్డు వారిచే నిర్మింపబడిన పందిరియందు యూనియన్ బోర్డు ప్రెసిడెంటు శ్రీయుత డి ఏ. విశ్వనాథరావుగారు గవర్నరుగారిని శ్రీమతి యశోదమ్మగారు (లేడీ డాక్టరు) గవర్నరు సతీమణిని పుష్పమాలాలంకృతులను గావించిరి. ప్రజల కష్టసుఖముల నరసిరి.

తర్వాత గవర్నరు దంపతులు కలెక్టరు మున్నగువారితో పురప్రవేశము వ్రాసిరి. అంజుమాన్ లైబ్రరీ పరిసరమందును, కన్యకా పరమేశ్వరి సత్రపు ప్రాంగణమునను, బ్రాంచ్ కో-ఆపరేటివ్ బ్యాంకు ముంభాగమునను ఇందుకై ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిళ్లయందు గవర్నరు దంపతులకు దండలు వేయబడెను. 9-45 గంటలకు వీరు సభాభవనమునకువచ్చి యూనీనులైరి. ధర్మవరపౌరుల పక్షమున శ్రీ ఆర్. ఎస్. సుబ్బయ్యపిళ్లెగారు స్వాగత పత్రము సమర్పించిరి.

తర్వాత శ్రీ పైడి లక్ష్మయ్యగారు గవర్నరు దంపతుల రాకకు సంతోషము వెలిబుచ్చి అనంతపుర మండలము ముఖ్యముగా నీ డివిజను (ధర్మవరము, అనంతపురము కల్యాణదుర్గము తాలూకాలు)కడు దీనదవనియు క్షామములచే ప్రతివత్సరము నించుమించుగ బాధపడు చుండుననియు ఇట్టి చోటికి సతీయుతులై గవర్నరువచ్చేయుట భాగ్యవిశేషమనియు పేరూరు దగ్గఱ పెన్న యానకట్ట, కుముద్వతి, భైరవ మిట్టల యానకట్టలు నిర్మించినట్లయిన క్షామము తొలగిపోవుననియు యిట్టి స్థితిలోనున్నను, ఈడివిజనువారు యుద్ధప్రయత్నముల కధికముగ తోడ్పడిరనియు త్వరలో యుద్ధము మిత్రమండలికి జయముతో ముగిసి లోకకల్యాణము ప్రాప్తించుననియు నుడివిరి.

పిదప గవర్నరు సభావేదిక ముందుభాగమునకు వచ్చి యిట్లుపన్యసించిరి. నాకు నేడొసంగబడిన స్వాగతమున కృతజ్ఞుడనై యున్నాను. ఈజిల్లాలో జనసంఖ్య తక్కువయని నాకు తెలియదు ఐనను యుద్ధప్రయత్నములకు జనసహాయ మెసగినందుటకు సంతోషమగుచున్నది ఇట్లే ధన

3 వ కాలంచూడుడు

సౌత్ యిండియా
కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లి॥
రేపటి యేర్పాటు నేడే చేసుకొనండి:
కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు పాలిసీవలన లాభములు అనేకములు. బహువిధములు.
లాభదాయకమైన యేజన్సీసంబంధమునకు యీసొసైటీతో పొత్తు కలుపుకొనుము.
హెడ్డాఫీసు: పో. బా. 182, మదరాసు.

అశోకా అమ్లాహార్ ఆయిల్
కురులనువెంబి-మెదడునుబల్లగానుంచును
విజయాకెమికల్ మద్రాసు

అభివృద్ధి పొందుటకు మీరు అభిలాషకలిగి యున్నారా?

అయితే, మామూలు గుమాస్తాగిరీ ఉద్యోగాలు మానుకొని రాయల్ యిండియన్ నేవీలో రైటరుగా మంచి లాభదాయకమైన వుద్యోగంలో చేరటానికి యిదే దివ్యమయిన తరుణం. మీరు మెట్రిక్యులేషన్‌గాని, దానికి సమానమయిన పరీక్షగాని ప్యాసయివున్నట్లయితే, నేడే మీరు చేరవచ్చును. 17½ మొదలు 30 యేండ్లలోపు వయసులో యెప్పుడైనా చేరుటకు మీరు అర్హులవుతారు. ప్రారంభజీతము నెలకు రు 60/- లు. గుమాస్తాపనులలో మంచి నేర్పుగలవారికి పురోభివృద్ధి అవకాశములు చాల గలవు. అనాదిగా వచ్చుచున్న యీ వుద్యోగంలో చేరండి. ఇప్పుడే సమీపమునగల రిక్రూటింగు ఆఫీసుకు స్వయంగాగాని, జాబుద్వారాగాని దరఖాస్తు పెట్టుకొండి.

★ ఆర్.ఐ.ఎన్.లో రైటరుగా చేరినవారికి ప్రారంభజీతము నెలకు రు 60/- లున్ను నెలకు రు 3/- ల డెఫర్డ్ జీతమున్ను యివ్వబడును. దీనికితోడు నివాసవసతి, రేషనులు, బట్టలు, వైద్యసౌకర్యములు ఉచితంగా యివ్వబడును. ఇంకా ధారాళమైన శలవు సౌకర్యములు, అదనపు అలవెన్సులు కలవు.

R★I★N
India's Navy

రైటర్లు దిగువ పనులను నేర్చుకొందురు . . .

టైపురైటింగు, షార్టుహాండు, వుత్తరాలువ్రాయుట, పంపుట మొదలైన పనులతోపాటు సెక్రటేరియల్ పనులు • అన్నిరకముల స్టోరులగురించిన లెక్కలపని • క్యాషియర్ పనులు, నాణకం పెనీలదబ్బు వెల్లించుట, లెక్కలువ్రాయుట • రికార్డులను నిర్వహించుట • ఆర్. ఐ. ఎన్. లో వివరించిన శిక్షణ కనుకూలముగా నౌకాచట్టము • కోడులను నిర్వహించుట • ఫిట్టరు, రైఫిలు వుపయోగించుట • కెడ్డులతోను, తెరచాపలతోను బోటులను నడుపుట • విమవాయనివారక సాధనములు • ప్రథమ చికిత్స.

దిగువ తెలిపిన యే రిక్రూటింగు ఆఫీసుకైనా నేడే వ్రాయుడు:

మదరాసు:—పురుసేట లైన్సు, మౌంటురోడ్ పోస్టు ఆఫీసు.. బెజవాడ:—బందరురోడు. విశాఖపట్టణము:—ఆంధ్ర ఇంజనీరింగు వర్క్సు బిల్డింగ్సు, విశాఖపట్టణము (వాల్తేరు రైల్వేస్టేషన్).

AAA 612.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.